# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు | చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 257 (కాంప్లిమెంటరీ కాపీ) 2-6-2024 పేజీలు : 14 | Digital Edition





## ఉద్విగ్న క్షణాలకు పదేళ్లు..

తూరుపున పొడుస్తున్న ఎర్రనిపొద్దు..
చల్లని చిరుజల్లుల నీలిమేఘం..
పసుపు పుప్పొడుల తంగేడులు..
విచ్చుకున్న పాలపిట్ట రెక్కల జిలుగులు..
మోదంతో విరగబూసిన మోదుగు పూలు..
నిగనిగల గునుగు కొసల మిసమిసలు..
పచ్చని జమ్మి చెట్టు లేలేత చిగుళ్లతో
దశాబ్ది ఉత్సవాల తెలంగాణపై
విరిసి మురిసిన సింగిడి
రాష్ట్రమంతటా సంబురాల సందడి!

నేటితో 'దశాబ్ది తెలంగాణ'.. అవతరణ ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు
అమరవీరుల స్థూపానికి నివాళులతో మొదలు..
ఉదయం పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర గీతం ఆవిష్కరణ
సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై ఫ్లాగ్‌మార్చ్..
650 మంది అమరుల కుటుంబాలకు ఆహ్వానం
తొలి, మలిదశ ఉద్యమ భాగస్వాములకూ పిలుపు.
. ట్యాంక్‌బండ్‌పై అందెశ్రీ, కీరవాణిలకు సన్మానం
నేటితో ఉమ్మడి రాజధానిగా కాలం చెల్లు..
ఇక తెలంగాణ పూర్తి అధీనంలోకి హైదరాబాద్

హైదరాబాద్/కవాడిగూడ/అడ్డగుట్ట, జూన్ 1 :
స్వరాష్ట్ర స్వప్నం సాకారమైన ఉద్విగ్న క్షణాలకు పదేళ్లు. తొలి, మలిదశ ఉద్యమాల్లో ఎన్నో త్యాగాలు, బలిదానాలతో భారతాన అవతరించిన తెలంగాణ రాష్ట్రం అస్తిత్వాన్ని చాటుకుంటూ.. అగ్రపథాన పయనిస్తూ.. దశాబ్ద కాలాన్ని దాటుతోంది. ఆత్మగౌరవ పోరాటం ఫలించిన క్షణాలను గుర్తు చేసుకుంటూ తెలంగాణ దశాబ్ది అవతరణ ఉత్సవాలకు ముస్తాబైంది. వివరాలు 2లో




## కాకతీయులను సమ్మక్క, సారక్కలను చంపిన రాజులుగనే చూస్త...

కళాతోరణం ఉంటదా ఉండదా అన్నది ప్రజలే నిర్ణయిస్తరు
ప్రభుత్వ చిహ్నం, విగ్రహంపై అసెంబ్లీలో చర్చకు పెడతం
రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంపై కేసీఆర్‌కు గౌరవమే లేదు..
తెలంగాణ గేయం రూపకల్పన పూర్తి బాధ్యత అందెశ్రీదే
డిమాండ్‌తోనే బీర్లకు కొరత.. విత్తనాల లోటు లేనే లేదు
లోక్‌సభ ఫలితాలు వంద రోజుల పాలనకు రెఫరెండమే!
9-12 ఎంపీ సీట్లు, కంటోన్మెంట్, ఎమ్మెల్సీ గెలుస్తం
తెలంగాణలో బీజేపీకి 4-5 సీట్లేనని నడ్డానే చెప్పిండు

కేసీఆర్ కోసమే ట్యాపింగ్ కేసు బీజేపీ సీబీఐకివ్వాలంటోంది
వేడుకలకు సోనియా రాకపోతే వీడియో సందేశం
మీడియాతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జూన్ 1:
"సమ్మక్క, సారక్క, జంపన్నలను చంపినవారిగానే కాకతీయ రాజులను నేను చూస్తా. పన్నులు చెల్లించబోం అని అన్నందుకు ఆ గిరిజన యోధులపై దాడి చేసి హతమార్చారు. రుద్రమదేవి హయాం వరకు కాకతీయ సామ్రాజ్యాన్ని రెడ్డి సామంతులు కాపాడారు. ప్రతాపరుద్రుడు వచ్చాక పద్మనాయకులను చేరదీశాడు. వారు చేయివ్వడంతో ఆ సామ్రాజ్యం పతనమైంది" అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వివరాలు 2లో



## తెలంగాణలో నువ్వా నేనా!

కాంగ్రెస-బీజేపీ మధ్య పోటాపోటీ..
అయినా, బీజేపీదే పైచేయి
బీఆర్ఎసకు ఒక్క సీటూ రాకపోవచ్చు..
ఎగ్జిట్ పోల్స్ అంచనా
కాంగ్రెస్‌కు 7-8, బీజేపీకి 8-9 సీట్లు..
ఇది ఆరా సర్వే
ఇరు పార్టీలకు 7-9 చొప్పున అని ఏబీపీ సీఓటర్ లెక్క

హస్తానికి 4-6, కమలానికి 11-12 సీట్లన్న
ఇండియా టుడే
బీఆర్ఎసకు ఒక్క సీటూ అనుమానమే!
ఎగ్జిట్ పోల్స్ సర్వే అంచనా

హైదరాబాద్, జూన్ 1 :
తెలంగాణలోని లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ నువ్వా నేనా అంటూ పోటీ పడ్డాయా!? ఫలితాల్లోనూ ఆ రెండూ ఢీకొంటున్నాయా!? రాష్ట్రంలో బీఆర్ఎస్ ఉనికిని కోల్పోనుందా!? ఈ ప్రశ్నలకు ఎగ్జిట్ పోల్స్ సర్వేలు 'ఔను' అనే అంటున్నాయి. శనివారం సాయంత్రం వెల్లడైన ఎగ్జిట్ పోల్స్ సర్వే సంస్థల అంచనా ప్రకారం.. కాంగ్రెస్, బీజేపీ సమాన సీట్లను సాధించనున్నాయి. వివరాలు 2లో




- ఇండియాదే గెలుపు
- తెలంగాణకు నాలుగు కేంద్ర మంత్రి పదవులు
- రాష్ట్రంలో 12 సీట్లు గెలుస్తాం
- పవర్ హాలిడే అన్నోడికి కరెంట్ షాకివ్వాలి
- కేసీఆర్ ఉద్యమకారుడు కాదు%%వ్యాపారస్తుడు
- విత్తనాలు వేరే బ్రాండ్ అడుగుతున్నారు
- 'ఉమ్మడి' గడువు ముగిసింది.. ఇక చర్చే లేదు
- సెక్రటేరియట్‌లో 'తెలంగాణ తల్లి విగ్రహం'
- జూన్ 27 తర్వాతే కొత్త పీసీసీ ప్రక్రియ
- 'దశాబ్ది' నిర్వహణ జీవితంలో మర్చిపోలేను :
- ఇష్టాగోష్టిలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్:
ఎగ్జిట్ పోల్స్ ఎలా ఉన్నప్పటికీ కేంద్రంలో 'ఇండియా బ్లాక్' ప్రభుత్వమే ఏర్పడుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి నాలుగు కేంద్రమంత్రి పదవులను అడుగుతామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ 9 నుంచి 13 ఎంపీ సీట్లు గెలుస్తామని అన్నారు. వివరాలు 2లో

## కాకతీయులను సమ్మక్క సారక్కలను చంపిన రాజులుగనే చూస్త...

కళాతోరణం ఉంటదా ఉండదా అన్నది ప్రజలే నిర్ణయిస్తరు
ప్రభుత్వ చిహ్నం, విగ్రహంపై అసెంబ్లీలో చర్చకు పెడతం
రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంపై కేసీఆర్‌కు గౌరవమే లేదు..
తెలంగాణ గేయం రూపకల్పన పూర్తి బాధ్యత అందెశ్రీదే
డిమాండ్‌తోనే బీర్లకు కొరత.. విత్తనాల లోటు లేనే లేదు
లోక్‌సభ ఫలితాలు వంద రోజుల పాలనకు రెఫరెండమే!
9-12 ఎంపీ సీట్లు, కంటోన్మెంట్, ఎమ్మెల్సీ గెలుస్తం
తెలంగాణలో బీజేపీకి 4-5 సీట్లేనని నడ్డానే చెప్పిండు
కేసీఆర్ కోసమే ట్యాపింగ్ కేసు బీజేపీ సీబీఐకివ్వాలంటోంది
వేడుకలకు సోనియా రాకపోతే వీడియో సందేశం
మీడియాతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 1:**

"సమ్మక్క, సారక్క, జంపన్నలను చంపినవారిగానే కాకతీయ రాజులను నేను చూస్తా. పన్నులు చెల్లించబోం అని అన్నందుకు ఆ గిరిజన యోధులపై దాడి చేసి హతమార్చారు. రుద్రమదేవి హయాం వరకు కాకతీయ సామ్రాజ్యాన్ని రెడ్డి సామంతులు కాపాడారు. ప్రతాపరుద్రుడు వచ్చాక పద్మనాయకులను చేరదీశాడు. వారు చేయివ్వడంతో ఆ సామ్రాజ్యం పతనమైంది" అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. భారత ప్రభుత్వం సారనాథ్ స్థూపం నుంచి అశోక చక్రాన్ని స్వీకరించిందని.. ఇది ధర్మాన్ని చాటుతుందని పేర్కొన్నారు. తెలంగాణ చిహ్నం మార్పునకు కేంద్రం అనుమతి తీసుకుంటాం అని చెప్పారు. "రాష్ట్ర చిహ్నానికి సంబంధించి కళాకారులు కొన్ని నమూనాలిచ్చారు. వాటిపై చర్చలు జరుగుతున్నాయి.

చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహంపై అసెంబ్లీలో చర్చకు పెడతాం. చిహ్నంలో కాకతీయ కళాతోరణం ఉండేదీ, లేనిదీ ప్రజలే నిర్ణయిస్తారు. సూచనలు, అభ్యంతరాలుంటే బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వానికి నివేదించవచ్చు" అని అన్నారు. శనివారం తన నివాసంలో మీడియాతో సీఎం రేవంత్ చిట్‌చాట్‌గా మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాల నిర్వహణ తనకు దక్కిన జీవితకాలపు అవకాశమని సీఎం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నేతృత్వంలో వీటిని నిర్వహించడం, అందరినీ భాగస్వాములు చేయడం అదృష్టమన్నారు. అమరుల స్థూపాన్ని రూ.వెయ్యి కోట్లతో కట్టాలని మొదట డిమాండ్ చేసింది తానేనన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం అంటే కేసీఆర్‌కు కనీస గౌరవం లేదని రేవంత్ మండిపడ్డారు. భారత్ కంటే ఒక రోజు ముందు పాకిస్థాన్ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకొన్నట్లు.. రాష్ట్ర ప్రభుత్వం కంటే ముందు కేసీఆర్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారని ఎద్దేవా చేశారు. దశాబ్ది వేడులకు రాని ఆయన అసెంబ్లీకి వస్తారంటే ఎవరు నమ్ముతారని అన్నారు. అమర వీరులన్నా, అమరుల స్థూపం అన్నా కేసీఆర్‌కు ఎందుకంత ద్వేషమని ప్రశ్నించారు. అమరుల స్థూపం వద్దకు వెళ్లేందుకు, పరేడ్ గ్రౌండ్, ట్యాంక్‌బండ్ కార్యక్రమాలకు, సోనియాగాంధీని ఆహ్వానించేందుకూ ఎన్నికల సంఘం అనుమతి తీసుకున్నట్లు సీఎం తెలిపారు.

నిబంధనలు కేసీఆర్, కేటీఆర్‌కు వేరేలా ఉంటాయా? అని వ్యాఖ్యానించారు. ఉద్యమంలో కేసీఆరే ఉండాలి.. ఆయన గురించే చర్చించాలా? అని నిలదీశారు. జయ జయహే తెలంగాణ గేయం రూపకల్పన బాధ్యతను దానిని రాసిన, పాడిన అందెశ్రీకే అప్పగించామని సీఎం స్పష్టం చేశారు. సంగీత దర్శకుడు మొదలు మొత్తం బృందాన్ని ఆయనే ఎంచుకున్నారని చెప్పారు. ఆ గీతం.. బృందగానంతో సాగుతుందని, వాయిద్యకారుల్లో బెంగాలీలు, మలయాళీలూ ఉండొచ్చునని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా మరో పదేళ్లు పొడిగించాలన్న కొందరు నేతల డిమాండ్‌పై స్పందిస్తూ.. రాష్ట్రం ఏర్పడిన మూడేళ్లకే ఏపీ ప్రభుత్వం వారికి సంబంధించినవన్నీ తెలంగాణకు అప్పగించేసి వెళ్లిపోయిందన్నారు.

ఇక ఆ చర్చే లేదని, అలాంటిది కావాల్సింది కేసీఆర్, కేటీఆర్‌కేనని వ్యాఖ్యానించారు. దశాబ్ది వేడుకలకు రావాలంటూ కేసీఆర్‌తో పాటు అన్ని పార్టీల అధినేతలనూ ఆహ్వానించామని సీఎం తెలిపారు. కానీ, తెలంగాణను వ్యాపార వస్తువుగా చేసుకుని ఇంకా లాభం పొందాలని కేసీఆర్ చూస్తున్నారని విమర్శించారు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస‌గా మార్చి పార్టీలో తెలంగాణను లేకుండా చేసుకుంది కేసీఆరేనన్నారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేస్తూ.. కేసీఆర్‌ను కాపాడేందుకు బీజేపీ నేతలు తాపత్రయపడుతున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. రాష్ట్ర పోలీసుల మనోధైర్యాన్ని దెబ్బతీయొద్దని హితవు పలికారు. కిషన్‌రెడ్డి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్నప్పుడే ఫోన్ ట్యాప్ అయిందని ఆరోపించారని, అప్పుడే ఎందుకు విచారణకు ఆదేశించలేదని ప్రశ్నించారు.

### అమరవీరులను గుర్తించే వ్యవస్థ ఏర్పాటు చేస్తాం

తెలంగాణ అమరులను గుర్తించే వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు. గ్రామసభల్లో దరఖాస్తులు తీసుకున్నామని, పోలీస్ స్టేషన్ల నుంచి ఎఫ్ఐఆర్‌లూ తెప్పించి.. పరిశీలిస్తామని చెప్పారు. బీజేపీ వాళ్లు చెప్పినవవి చేయడానికి తమ పార్టీ వారి అనుబంధ సంస్థ కాదని పేర్కొన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఏం చేస్తామో చెప్పి ఓట్లడిగాయని, ప్రజలు వారికి ఇవ్వాల్సింది ఇచ్చారన్నారు. సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహం కోసం శంకుస్థాపన చేసిన స్థలంలో తాము తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని అనుకున్నామని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయ కాంపౌండ్ లోపలే ప్రతిష్ఠించనున్నట్లు వెల్లడించారు. విగ్రహం రూపకల్పన బాధ్యతను ఫైన్ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్‌కు అప్పగించినట్లు తెలిపారు.

డిమాండ్ పెరగడం వల్లనే బీర్లకు కొరత

డిమాండ్ పెరగడం వల్లనే రాష్ట్రంలో బీర్ల కొరత ఏర్పడిందని సీఎం చెప్పారు. కొత్త బ్రాండ్లపైన స్పందిస్తూ దారిన పోయే ఏ బ్రాండ్ అయినా బెవరేజెస్ కార్పొరేషన్ గోదాంలో స్టాక్ పెట్టుకోవచ్చని, అమ్ముడుపోయినవాటికి కార్పొరేషన్.. పైసలు కట్టిస్తదన్నారు. ఒక్క సంస్థకు చెందినవి తప్ప రాష్ట్రంలో విత్తనాలకు కొరత లేదని సీఎం స్పష్టం చేశారు. ఆ సంస్థ ఇప్పటికే మొత్తం కేటాయించేసిందని, ఇంకా కావాలంటే సమయం పడుతుందన్నారు. ఆదిలాబాద్‌లోనే సమస్య ఉందని, మహారాష్ట్ర రైతులు వచ్చి విత్తనాలు తీసుకెళ్తుండడమే దీనికి కారణమని పేర్కొన్నారు. పంద్రాగస్టు కల్లా రుణమాఫీ అమలు చేస్తామని సీఎం మరోసారి చెప్పారు. లే అవుట్ చేసిన భూములు, రోడ్లు, టాటా బిర్లాలకు కూడా రైతు బంధు ఇచ్చారని కేసీఆర్‌ను తప్పుబట్టారు. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలన్నదానిపై అసెంబ్లీలో చర్చ పెడతామని స్పష్టం చేశారు.

### కాళేశ్వరంపై కేసీఆర్ 3 నెలలు ఏం చేశారు?

కాళేశ్వరం బ్యారేజీలకు సంబంధించి ఏజెన్సీలు ఇచ్చే నివేదికలను బట్టి చర్యలు తీసుకుంటామని సీఎం చెప్పారు. కేసీఆర్ ఉన్నప్పుడే మేడిగడ్డ కుంగిందని.. మూడు నెలల్లో ఎందుకు మరమ్మతులు చేయించలేదని ప్రశ్నించారు. కేసీఆర్ తన మేధావితనంతో ఎన్డీఎస‌ఏకు నివేదిక ఇవ్వాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి నిరోధంపై స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఉన్నది విద్యుత్తు అంతరాయాలే కానీ.. కోతలు కాదని రేవంత్ స్పష్టం చేశారు. ఏ సబ్‌స్టేషన్‌కైనా వెళ్లి ఐదు నెలల లాగ్‌బుక్‌లు తీద్దామని, కోతలా? అంతరాయాలా? అన్నది పరిశీలన చేద్దామని బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు. తీవ్ర ఎండలు, కరువు పరిస్థితులతో నీళ్లు లేక విద్యుత్తు వాడకం తీవ్రంగా పెరిగిందని, ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ ఎక్కువై ట్రిప్ అవడం, కాలిపోవడంతో సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందన్నారు. కాగా, నయీమ్ కేసుకు సంబంధించి ఇంకా చర్చే జరగలేదని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 2 లక్షల ఉద్యోగాలిచ్చామన్న కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. తాము ఇచ్చిన 30 వేల ఉద్యోగాలతో జాబితాను విడుదల చేస్తామని, బీఆర్ఎస్ జాబితాను విడుదల చేయాలని సవాల్ విసిరారు. టీ శాట్ ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలో డిజిటల్ క్లాసులు నిర్వహించేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నట్లు సీఎం వెల్లడించారు. ఉపాధ్యాయుడు అందుబాటు లేని స్కూళ్లలో ఇది ఉపయోగంగా మారుతుందన్నారు.

### రెఫరెండమే.. కేంద్రంలో ఇండియానే

లోక్‌సభ ఎన్నికల ఫలితాలు తమ వంద రోజుల పాలనకు రెఫరెండమేనని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ, కంటోన్మెంట్‌లోనూ గెలుస్తామన్నారు. ఆశించిన ఫలితం రాకుంటే ఏం చేస్తారనగా.. ప్రస్తుతం రోజుకు 18 గంటలు కష్టపడుతున్నామని, ఇకపై మరో రెండు గంటలు అదనంగా పనిచేస్తానన్నారు. కాంగ్రెసకు 9 నుంచి 12 సీట్లు వస్తాయని, బీజేపీకి 4 నుంచి 5 సీట్లు వస్తాయంటూ ఆ పార్టీ అధ్యక్షుడు నడ్డానే ట్వీట్ చేశారన్నారు. కేంద్రంలో ఇండియా కూటమి వస్తుందని, కీలకమైన మంత్రి పదువులు తీసుకుని రాష్ట్రానికి ఎక్కువ నిధులు తెచ్చుకుంటామని చెప్పారు. కేంద్ర బడ్జెట్ తర్వాతనే రాష్ట్రంలో బడ్జెట్ సమావేశాలు ఉంటాయని స్పష్టత ఇచ్చారు.

### ఆవిర్భావ వేడుకలకు సోనియా రావట్లేదా!

ఆమె రావడమో.. సందేశాన్ని పంపడమో.. ఏదో ఒకటి జరుగుతుందన్న సీఎం రేవంత్

**హైదరాబాద్, జూన్ 1:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలకు కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ హాజరు కావడంలేదా? ఆవిడ పంపిన సందేశాన్నే చదివి వినిపించనున్నారా? సీఎం రేవంత్‌రెడ్డి శనివారం తన నివాసంలో మీడియాతో చిట్‌చాట్ చేస్తూ.. చెప్పిన మాటలు దీన్నే స్పష్టం చేస్తున్నాయి. ఆదివారం రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా నిర్వహించే సభకు సోనియాగాంధీ రావాలని, సన్మానాన్ని స్వీకరించాలని తాను కోరుకుంటున్నానని, అయితే ఆమె రావడమో.. లేక సందేశాన్ని పంపడమో ఏదో ఒకటే జరుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన సోనియాగాంధీని ఆవిర్భావ వేడుకల సందర్భంగా సన్మానించాలని రాష్ట్ర క్యాబినెట్ తీర్మానించడం, సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లి ఆమెను ఆహ్వానించడం తెలిసిందే. వచ్చేందుకు ఆమె అంగీకారాన్నీ తెలిపారు. అయితే ప్రస్తుతం సోనియా ఆరోగ్య పరిస్థితి రీత్యా ఆవిర్భావ వేడకలకు వెళ్లకపోవడం శ్రేయస్కరమంటూ డాక్టర్లు సూచించారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఆదివారంనాటి కార్యక్రమానికి ఆమె హాజరవుతుందా.. లేదా? అన్నది డైలమాలో పడింది.

## ఉద్విగ్న క్షణాలకు పదేళు

తూరుపున పొడుస్తున్న ఎర్రనిపొద్దు..
చల్లని చిరుజల్లుల నీలిమేఘం..
పసుపు పుప్పొడుల తంగేడులు..
విచ్చుకున్న పాలపిట్ట రెక్కల జిలుగులు..
మోదంతో విరగబూసిన మోదుగు పూలు..
నిగనిగల గునుగు కొసల మిసమిసలు..
పచ్చని జమ్మి చెట్టు లేలేత చిగుళ్లతో
దశాబ్ది ఉత్సవాల తెలంగాణపై
విరిసి మురిసిన సింగిడి
రాష్ట్రమంతటా సంబురాల సందడి!

నేటితో 'దశాబ్ది తెలంగాణ'.. అవతరణ ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు
అమరవీరుల స్తూపానికి నివాళులతో మొదలు..
ఉదయం పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర గీతం ఆవిష్కరణ
సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై ఫ్లాగ్‌మార్చ్.. 650 మంది అమరుల కుటుంబాలకు ఆహ్వానం
తొలి, మలిదశ ఉద్యమ భాగస్వాములకూ పిలుపు.. ట్యాంక్‌బండ్‌పై అందెశ్రీ, కీరవాణిలకు సన్మానం
నేటితో ఉమ్మడి రాజధానిగా కాలం చెల్లు.. ఇక తెలంగాణ పూర్తి అధీనంలోకి హైదరాబాద్

**హైదరాబాద్/కవాడిగూడ/అడ్డగుట్ట, జూన్ 1 :**

స్వరాష్ట్ర స్వప్నం సాకారమైన ఉద్విగ్న క్షణాలకు పదేళ్లు. తొలి, మలిదశ ఉద్యమాల్లో ఎన్నో త్యాగాలు, బలిదానాలతో భారతాన అవతరించిన తెలంగాణ రాష్ట్రం అస్తిత్వాన్ని చాటుకుంటూ.. అగ్రపథాన పయనిస్తూ.. దశాబ్ద కాలాన్ని దాటుతోంది. ఆత్మగౌరవ పోరాటం ఫలించిన క్షణాలను గుర్తు చేసుకుంటూ తెలంగాణ దశాబ్ది అవతరణ ఉత్సవాలకు ముస్తాబైంది. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఉత్సవాన్ని కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించాలని నిర్ణయించింది. గొప్పగొప్ప నాయకులను ఆహ్వానిస్తూ.. తెలంగాణ కోసం అమరులైన వారి కుటుంబాలకు సముచిత స్థానం కల్పిస్తూ ఉత్సవ నిర్వహణకు సకల ఏర్పాట్లు చేసింది. ఆదివారం ఉదయం 9.30 గంటలకు గన్‌పార్కు వద్ద అమరులకు నివాళులర్పించడంతో మొదలు పెట్టి.. 10 గంటలకు పరేడ్ గ్రౌండ్‌లో పతాకావిష్కరణతో సగర్వంగా, సమున్నతంగా 'దశాబ్ది తెలంగాణ' ఆవిష్కృతం కానుంది. రాత్రి బాణసంచాతో వెలుగులు విరజిమ్ముతూ కార్యక్రమం ముగియనుంది.

రోజంతా నిర్వహించే ఈ కార్యక్రమం కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. 1969లో జరిగిన తొలిదశ తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరుల కుటుంబాలను, మలిదశ ఉద్యమంలో ఆత్మబలిదానాలు చేసుకున్నవారి కుటుంబాలను ఆహ్వానించింది. తొలి, మలి దశ ఉద్యమాల్లో భాగస్వాములైనవారికీ ఆహ్వానాలు అందాయి. తెలంగాణ కోసం గొంతెత్తిన చుక్కా రామయ్య వంటి వారిని కూడా సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఇంటికివెళ్లి ఆహ్వానించారు. ఇలా 650 మంది అమరుల కుటుంబాలను ఉత్సవానికి ఆహ్వానించారు. వీరందరికీ సముచిత స్థానం కల్పించడం ద్వారా రాష్ట్రం కోసం చోటుచేసుకున్న ప్రాణత్యాగాలను గుర్తు చేసుకోబోతోంది. స్వయం సహాయక బృందాల మహిళలను కూడా ఆహ్వానించి, ఉద్యమంలో మహిళల పాత్రను ప్రభుత్వం వివరించనుంది. రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీని ఉత్సవానికి ఆహ్వానించింది. సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఢిల్లీకి వెళ్లి ఆమెను ఆహ్వానించారు. అయితే ఆమె ఆరోగ్యం బాగుంటే రావొచ్చని ఆశిస్తున్నారు. ఒకవేళ రాకపోయినా.. తెలంగాణ ప్రజలను ఉద్దేశించి సందేశాన్ని పంపించనున్నారని తెలిసింది. రాష్ట్ర విభజన జరిగి పదేళ్ల కాలం పూర్తి కానున్నందున..



ఉమ్మడి రాజధాని హైదరాబాద్ ఇక పూర్తిగా తెలంగాణ రాష్ట్ర అధీనంలోకి రానుంది. భవిష్యత్తులో తెలంగాణ రాజధానిగానే ఉండబోతోంది.

### అంగరంగ వైభవంగా వేడుకలు..

తెలంగాణ దశాబ్ది వేడుకలకు ట్యాంక్‌బండ్ ముస్తాబైంది. 700 మంది కళాకారులతో వివిధ ప్రదర్శనలు, 5వేల మందితో జాతీయ జెండాలను చేత పట్టుకొని ఫ్లాగ్‌మార్చ్, హుస్సేన్‌సాగర్ చుట్టూ లేజర్ షో, బాణసంచా కాల్చుతూ సంబరాలు జరగనున్నాయి. వేడుకలను తిలకించడానికి వచ్చే ప్రజలకు ఇబ్బందులూ కలగకుండా ట్యాంక్‌బండ్ పొడవునా భారీ గ్రిల్స్ ఏర్పాటు చేశారు. ప్రజలు నిలబడి వేడుకలను తిలకించే విధంగా ప్రత్యేక స్క్రీన్లను ఏర్పాటుచేశారు. ప్రజలు ఆహారపదార్థాలు, వివిధ రకాల వస్తువులు కొనుగోలు చేసేందుకు 80 స్టాళ్లను ఏర్పాటు చేశారు. మంచినీటి కొరత లేకుండా వాటర్ బోర్డు అధికారులు వాటర్ స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ట్యాంక్‌బండ్, పరేడ్‌గ్రౌండ్‌లో ఏర్పాట్లను రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు తదితరులు శనివారం పరిశీలించారు.

### 'జయ జయహే తెలంగాణ' గీతంతో ఫ్లాగ్‌మార్చ్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు సమాచార శాఖ కమిషనర్ హనుమంతరావు తెలిపారు. దశాబ్ది వేడుకల వివరాలను శనివారం సచివాలయంలో ఆయన వివరించారు. ఆదివారం ఉదయం 9:30 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించిన అనంతరం 9:55 గంటలకు పరేడ్ గ్రౌండ్‌కు చేరుకుంటారని, 20 నిమిషాలపాటు మార్చ్‌పాస్ట్ ఉంటుందని పేర్కొన్నారు. ఆ తర్వాత ఉదయం 10:35 గంటలకు రాష్ట్ర గీతం (జయ జయహే తెలంగాణ) ఆవిష్కరణ జరుగుతుందని, 10:43 గంటలకు సీఎం ప్రసంగం, అనంతరం అవార్డుల ప్రదానం ఉంటుందని తెలిపారు. కార్యక్రమం మొత్తం 1:35 గంటలపాటు జరుగుతుందన్నారు. సాయంత్రం 6:30 గంటలకు సీఎం ట్యాంక్‌బండ్ వద్దకు చేరుకుంటారని, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా 'జయ జయహే తెలంగాణ' పూర్తి పాటతో ఫ్లాగ్ వాక్ జరుగుతుందని వెల్లడించారు. ట్యాంక్‌బండ్‌పై కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు కీరవాణికి సన్మానం జరుగుతుందని, ట్యాంక్‌బండ్ వద్ద దాదాపు 2 గంటల పాటు కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. వేడుకల సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై పండుగ వాతావరణం ఉంటుందని, శనివారం సాయంత్రం నుంచే షాపింగ్, గేమ్ షోలు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఇక ఆదివారం సాయంత్రం 5 గంటల్లోపే ప్రజలు ట్యాంక్‌బండ్‌పైకి చేరుకోవాలని సూచించారు. వేడుకలకు అందరూ ఆహ్వానితులేనన్నారు.

## తెలంగాణలో నువ్వా నేనా!

కాంగ్రెస-బీజేపీ మధ్య పోటాపోటీ.. అయినా, బీజేపీదే పైచేయి
బీఆర్ఎసకు ఒక్క సీటూ రాకపోవచ్చు.. ఎగ్జిట్ పోల్స్ అంచనా
కాంగ్రెస్‌కు 7-8, బీజేపీకి 8-9 సీట్లు.. ఇది ఆరా సర్వే
ఇరు పార్టీలకు 7-9 చొప్పున అని ఏబీపీ సీఓటర్ లెక్క
హస్తానికి 4-6, కమలానికి 11-12 సీట్లన్న ఇండియా టుడే
బీఆర్ఎసకు ఒక్క సీటూ అనుమానమే!
ఎగ్జిట్ పోల్స్ సర్వే అంచనా

**హైదరాబాద్, జూన్ 1 :**

తెలంగాణలోని లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ నువ్వా నేనా అంటూ పోటీ పడ్డాయా!? ఫలితాల్లోనూ ఆ రెండూ ఢీకొంటున్నాయా!? రాష్ట్రంలో బీఆర్ఎస్ ఉనికిని కోల్పోనుందా!? ఈ ప్రశ్నలకు ఎగ్జిట్ పోల్స్ సర్వేలు 'ఔను' అనే అంటున్నాయి. శనివారం సాయంత్రం వెల్లడైన ఎగ్జిట్ పోల్స్ సర్వే సంస్థల అంచనా ప్రకారం.. కాంగ్రెస్, బీజేపీ సమాన సీట్లను సాధించనున్నాయి. మరికొన్ని సంస్థలు అయితే.. కాంగ్రెస్ కంటే బీజేపీయే పైచేయి సాధిస్తుందని అంచనా వేస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ఆరా సర్వే సంస్థ, ఏబీపీ-సీ ఓటర్, పీపుల్స్ పల్స్ సంస్థలు రెండు పార్టీలు దాదాపు సమాన సంఖ్యలో సీట్లు గెలుచుకుంటాయని పేర్కొన్నాయి. కాంగ్రెస్ కచ్చితంగా విజయం సాధించనున్న స్థానాల్లో వరంగల్, పెద్దపల్లి, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం, నాగర్ కర్నూలు, భువనగిరి ఉన్నాయని అనేక సంస్థలు పేర్కొన్నాయి.

కాంగ్రెస్ గెలుపొందనున్న అన్ని స్థానాల్లోనూ బీజేపీ రెండో స్థానంలో, బీఆర్ఎస్ మూడో స్థానంలో ఉండనున్నాయి. ఇండియా టుడే, న్యూస్-18, జన్ కీ బాత్, ఇండియా టీవీ-సీఎన్ఎక్స్ సంస్థలు మాత్రం బీజేపీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటుందని విశ్లేషించాయి. గత ఎన్నికల్లో 4 స్థానాల్లో బీజేపీ గెలిచింది. వీటిలో ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, సికింద్రాబాద్ ఉన్నాయి. వీటిని నిలబెట్టుకోవడంతోపాటు చేవెళ్ల, మల్కాజిగిరి, జహీరాబాద్ స్థానాల్లోనూ విజయం సాధించే అవకాశాలున్నాయని ఈ సంస్థలు పేర్కొన్నాయి. అన్ని సంస్థల కంటే భిన్నంగా బీజేపీ 11-12 స్థానాలను కైవసం చేసుకుంటుందని ఇండియా టుడే - మై యాక్సిస్ సంస్థ తెలిపింది. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 43 శాతం ఓట్లను సాధిస్తుందని అంచనా వేసింది. బీజేపీ 7-10 స్థానాలను కైవసం చేసుకుంటుందని సీఎన్ఎన్ సంస్థ తెలిపింది.

బీఆర్ఎస్ 9 నుంచి 0కురాష్ట్రంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీ ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఘోర పరాభవాన్ని మూటగట్టుకోనుందని దాదాపు అన్ని సర్వే సంస్థలు అంచనా వేశాయి. పోటీ చేసిన అన్ని స్థానాల్లోనూ ఆ పార్టీ ఓటమి పాలవ్వనుందని దాదాపు అన్ని సంస్థలు తేల్చి చెప్పాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో అత్యధికంగా 9 స్థానాలు సాధించిన గులాబీ పార్టీ.. ఈసారి అన్నిచోట్ల మూడో స్థానానికి పరిమితం కానుందని వివరించాయి. ఒక్క సీఎన్ఎన్ మాత్రమే బీఆర్ఎస్ 2-5 స్థానాలు సాధించే అవకాశముందని పేర్కొంది.

సంస్థ కాంగ్రెస్ బీజేపీ బీఆర్ఎస్ ఎంఐఎం
ఆరా 7-8 8-9 0 1
ఏబీపీ-సీఓటర్ 7-9 7-9 0 1
పీపుల్స్ పల్స్ 7-9 6-8 0-1 1
ఇండియా టీవీ 6-8 8-10 0-1 1
న్యూస్ 18 5-8 7-10 0-1 0-1
జన్‌కీ బాత్ 4-7 9-12 0-1 1
ఆపరేషన్ చాణక్య 8 7 1 1
ఇండియ టీవీ
-మై యాక్సెస్ 4-6 11-12 0 1
సిఎన్ఎన్ 5-8 7-10 2-5 1

హైదరాబాద్:

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కూడా హస్తం పార్టీ హవా కొనసాగనుందని తెలిపారు. అనుకున్న ఫలితాలు రాకపోతే ఇక నుంచి మరో రెండు గంటలు (20 గంటలు) ఎక్కువ పని చేస్తానని వ్యాఖ్యానించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకులకు సోనియాగాంధీ వస్తారనీ ఆశిస్తున్నట్టు తెలిపారు. డాక్టర్ల సలహామేరకు ఆమె నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. పదేండ్ల తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాల సమయంలో తాను సీఎంగా ఉండటం, ఘనంగా ఉత్సవాలు నిర్వహించడమనేది తన జీవితంలో మరిచిపోలేని జ్ఞాపకమన్నారు. శనివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో సీఎం రేవంత్ విలేకర్లతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. తెలంగాణ సెంటిమెంట్‌ను కేసీఆర్ వ్యాపారంగా వాడుకున్నారని విమర్శించారు. రైతు భరోసాను ఎవరికి ఇవ్వాలి, ఎవరికి ఇవ్వకూడదనే అంశంపై శాసనసభలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. పేదలకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలన్నదే తమ అభిమతమన్నారు. కాళేశ్వరం వద్ద అత్యంత ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. కాళేశ్వరం, మేడిగడ్డ అంశంపై ఎన్‌డీఎస్ఏ రిపోర్టు ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ విషయమై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విచారణాధికారిలా మాట్లాడు తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో టీ శాట్ ద్వారా నిపుణులతో విద్యా బోధన చేస్తామన్నారు. అందుకు తగిన ఏర్పాట్లు చేయాలంటూ ఆ సంస్థ సీఈవోను ఆదేశించారు.రాష్ట్రంలో కరెంట్ కోతలు లేవని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కోతలు ఉన్నాయని మాట్లాడిన వారికి కరెంట్ షాక్ ఇవ్వాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరువు, ఎండలతో కరెంట్ వినియోగం పెరిగిందన్నారు. దీంతో ట్రాన్స్‌ఫారమ్‌లపై లోడ్ ఎక్కువగా ఉంటోందన్నారు. కరెంట్ కోతలు ఉన్నట్టు నిరూపించాలని బీఆర్ఎస్‌కు సవాల్ విసిరారు. ఈ విషయంలో కేసీఆర్ మైండ్ దొబ్బిందన్నారు. అధికారం కోల్పోవడంతో ఆయన ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదని విమర్శించారు. విద్యుత్ సమస్యలపైన బహిరంగ చర్చకు సిద్ధమేనని క్టటీఆర్, హరీశ్‌రావులకు రేవంత్ సవాల్ విసిరారు. రైతులకు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అయితే వారు మరో రకం బ్రాండ్ పత్తి విత్తనాలను అడుగుతున్నారని తెలిపారు. ఎన్నికల కోడ్ తర్వాత విత్తనాలపై సమీక్షించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. రైతు భరోసా విషయమై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అనేక భూముల్లో ప్లాట్లు అయ్యాయనీ, రాళ్లు, రప్పలు ఉన్న భూములకు ఇవ్వకూడదనేది తమ విధానమన్నారు. ఉద్యోగులకు బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలనుకుంటే, ముందుగా సీఎం, మంత్రులు, సీఎస్, కార్యదర్శులు, సచివాలయ అధికారులకు బయో మెట్రిక్ అమలు చేస్తామన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సోనియా గాంధీని ఆహ్వానించామని, ఆమె ఆరోగ్యం బాగుంటే వస్తారని తెలిపారు. సచివాలయం లోపలనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఆ విగ్రహ రూపకల్పన బాధ్యతలను ఫైన్ ఆర్ట్ కళాశాల ప్రిన్సిపల్‌ను అప్పగించినట్టు రేవంత్ తెలిపారు. ఇప్పటికే టీఎస్‌ను టీజీగా మార్చుకున్నామని తెలిపారు.

ఈ విషయంలో ఏ రాష్ట్రానికి లేని విధానాన్ని నాటి సీఎం కేసీఆర్ తీసుకున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆదివారం విడుదల చేస్తామని సీఎం రేవంత్ అన్నారు. జయ జయహే పాట విషయంలో పూర్తి బాధ్యతను రచయిత అందే శ్రీకి అప్పగించామనీ, ఈ విషయంలో ఎలాంటి అనుమానాలున్నా ఆయన్ను సంప్రదించాలని కోరారు. ఆ పాట పాడటంలో వ్యక్తుల ప్రమేయం లేదనీ, సామూహికంగా పాడారని తెలిపారు. ఆ పాటను ఎవరూ పాడారో తెలియకుండా విమర్శలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో తెలంగాణ తల్లి విగ్రహం, చిహ్నాన్ని ఆవిష్కరిస్తామన్నారు. అమరవీరులను గుర్తించేందుకు ప్రత్యేకంగా కమిటీ ఏర్పాటు చేసి, వారి కుటుంబాలకు న్యాయం చేస్తామన్నారు. రూ.1000 కోట్లతో అమరవీరుల స్థూపం కట్టాలంటూ గతంలోనే తాను డిమాండ్ చేసిన విషయాన్ని రేవంత్ గుర్తు చేశారు. సమ్మక్క, సారలమ్మ, జంపన్నలను చంపిన రాజులుగానే తాను కాకతీయులను చూస్తానని ఈ సందర్భంగా రేవంత్ చెప్పారు. భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలకు కేసీఆర్ రావాల్సి ఉందన్నారు. ఆయనకు రాష్ట్ర అవతరణ దినోత్సవంపై గౌరవం లేదని విమర్శించారు. దేశ స్వాతంత్ర్యాన్ని పాకిస్తాన్ ఒక రోజు ముందుగా వేడుకలు చేసినట్టుగానే%ా% కేసీఆర్ కూడా ఒక రోజు రాష్ట్ర అవతరణ వేడుకలను నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. అఖిలపక్ష సమావేశానికి ఆహ్వానిస్తామంటే రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారని విమర్శించారు.వేడుకలకు అందరినీ ఆహ్వానించామని తెలిపారు. అమరుల త్యాగాలు, అమరుల స్థూపం అంటే బీఆర్ఎస్‌కు లెక్కలేదా? అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర చిహ్నంపై బీఆర్ఎస్ తన అభిప్రాయాన్ని సబ్ కమిటీకి తెలపకుండా రోడ్లపైకి వచ్చి ఆందోళన చేయడాన్ని బట్టి ఆపార్టీ నేతలు వైఖరేంటో అర్థమైందన్నారు. ఇంకా వారిని అడిగేదేమున్నదని అన్నారు. రాష్ట్రంలో విద్య, క్రీడలను ప్రోత్సహించాలని భావిస్తున్నామని తెలిపారు. బీసీల కులగణ చేపట్టేందుకు వీలుగా ఆదేశాలు జారీ చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫుట్ బాల్ గ్రౌండ్‌లను ఏర్పాటు చేస్తామనీ, వారంలో ఒకరోజు ఒక ప్రభుత్వ కళాశాల విద్యార్థులతో ఫుట్ బాల్ ఆడుతారని తెలిపారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన శివకుమార్



ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా శనివారం నాడు తిరుపతిలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసి పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలిపిన చౌటుప్పల్ మండలం డి నాగవరం గ్రామనికి చెందిన యువజన కాంగ్రెస్ మండల నాయకులు ఆదిమూలం శివకుమార్.

## ఘనంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

మునుగోడు పేద ప్రజల పెన్నిధిమునుగోడు శాసనసభ్యులు

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగాముస్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజుబంగారిగడ్డ సి ఎచ్ సి గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రోగులందరికీ పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, చౌటుప్పల మండల్ ఇన్చార్జి పబ్బు రాజుగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, మరియు సీనియర్ నాయకుడు ఉబ్బు వెంకటయ్య, మరియు కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినం సందర్బంగా రక్తదాన శిబిరం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయటం జరిగింది. అందులో భాగంగా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ పెద్దలు మరియు కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేయటం జరిగింది. రక్తదానం చేసినవారిలో ఆదిమహావిష్ణువు దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి, సురుగు శ్రీనివాస్, బొమ్మ మైసయ్య, ఆదిమూలం శ్రీను, అత్తపురం వెంకట్ రెడ్డి బూసిరెడ్డి నరేందర్ రెడ్డి,ఊదరి రమేష్,పరమేష్,పందుల నగేష్, బొమ్మ సుమన్ కుంటి గణేష్ తదితరులు రక్త దానం చేశారు. ఈ కార్యక్రమానికి సీతారామచంద్ర స్వామి దేవాలయ చైర్మన్ దాచేపల్లి మనోహర్, రసాల జంగయ్య, బొమ్మసాలయ్య, వడ్డేపల్లి బిక్షపతి, పగుడాల నరేష్, మెరుగు సాయి, బిట్టు రాము, సిలివేరు లింగస్వామి తదితరులు పాల్గొని కార్యక్రమం ని విజయవంతం చేయట%శీ% జరిగింది.

## సర్జికల్ క్యాంప్ పేదలకు గొప్ప వరం..

- ప్రజల ఆరోగ్యమే వంశీకృష్ణ ధ్యేయం
- సర్జికల్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలి
-యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

ఈ నెల 5,6 తేదీలలో అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించే సర్జికల్ క్యాంప్ పేద ప్రజలకు ఇది గొప్పవరం లాంటిదని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్ అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేద ప్రజల ఆరోగ్యం సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన అన్నారు.ఈ ప్రాంత వాసిగా ప్రాంతంలో ప్రజలు ఆరోగ్యంపై ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అయన అన్నారు. ఆర్థిక స్థోమత లేక చాల మంది ప్రజలు అనారోగ్యం



పాలవుతున్నారని అయన అన్నారు. సర్జికల్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, జడ్పిటిసి డాక్టర్ చిక్కుడు అనురాధ వైద్యులు నిజమైన దేవుళ్ళు అని అన్నారు. సర్జికల్ క్యాంప్ లో పాల్గొనే వారు ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన అన్నారు.

# తెలంగాణ సాధించడంలో జర్నలిస్టులది మరువలేని పాత్ర

-తెలంగాణ రాష్ట్ర పదవ ఆవిర్భావ శుభాకాంక్షలు
-ఏ డి జె ఎఫ్.జర్నలిస్ట్ మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు.మామిడాల రవీందర్

ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల జిల్లా. తెలంగాణ రాష్ట్రం జూన్ 2న నిర్వహించే పదోవ. ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఏ డి జె ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ మామిడాల రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించడంలో జర్నలిస్టుల పాత్ర ప్రత్యేకమైనదిగా ప్రభుత్వం జర్నలిస్టులకు ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు అలాగే. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన ఉద్యమాలను ప్రపంచ నలుమూలలకు తెలిసేలా జర్నలిస్టులు ముందున్నారు కళాకారులు,విద్యార్థులు, రచయితలు ఇలా సబ్బండ వర్గాల వారు చేసిన ఉద్యమాలను చూసి ఆనాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించడం వెనుక జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని జర్నలిస్టు సంఘాల వారు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యమాలలో పాల్గొని రాష్ట్రం సిద్ధించడానికి ప్రధాన కారకులైన సంగతి ప్రస్తుత ప్రభుత్వాలు మర్చిపోవద్దని జర్నలిస్టుల సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 ఏండ్లు అయినప్పటికి రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టుల బతుకులు ఏ.మాత్రం.మారలేదని ఈ ప్రభుత్వంలోనైనా మాకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తపరిచినారు



# ఫలితాలకు మిగిలింది 3 రోజులే..

పార్టీలు మారిన నేతల్లో ఉత్కంఠ..
పోలింగ్ నాటి నుంచి ఎక్కడ నలుగురు కలిసిన..
మనం గెలుస్తున్నమా..?
మన అభ్యర్థికి ఎంత మెజారిటీ వస్తుంది..?
మన పార్టీ హవా ఎలా ఉంది..?

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల వివిధ పార్టీల నాయకులు అయోమయంలో పడిపోతున్నారు. ఎందుకంటె ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో గెలుపు ఎవరిని వారిస్తుందోనని కలవర పడుతున్నారు.ఎన్నికల ఫలితాలకు మిగిలింది ఇంకా 3 రోజులే..కాబట్టి పార్టీలు మారిన నేతల్లో ఉత్కంఠ

లోక్ సభ ఎన్నికలు ఫలితాలు గడువు సమీపిస్తుండటంతో హైదరాబాద్,రంగారెడ్డి, మేడ్చల్,మల్కాజ్ గిరి,వికారాబాద్ జిల్లాల నేతల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. పోలింగ్ నాటి నుంచి ఎక్కడ నలుగురు కలిసిన మనం గెలుస్తున్నమా..?మన అభ్యర్థికి ఎంత మెజారిటీ వస్తుంది..? మన పార్టీ హవా ఎలా ఉంది..? అనే మాటలు వినబడుతున్నాయి.ఈ ఉత్కంఠ ప్రధానంగా ఎన్నికల ముందు పార్టీలు మారిన నేతల్లో అధికంగా కనబడడం



గమనార్హం.ఫలితాలు ఎలా ఉంటాయో వేచి చూడాలి.

## జూన్ 8న జరుగు ఐఎఫ్టియు పాలేర్ ఏరియా రెండవ సభను జయప్రదం చేయండి.



ఐఎఫ్టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడి కత్తుల రామదాస్ పిలుపు.

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం

జూన్ 8వ తారీఖున జరుగు ఐఎఫ్టియు పాలేరు ఏరియా రెండో మహాసభను జయప్రదం చేయాలని ఈరోజు భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో ఐఎఫ్టియు రెండో మహాసభల పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది .ఈ సమావేశంలో ఐఎఫ్టియు పాలేరు ఏరియా ప్రధానకార్యదర్శి పగిడికత్తుల రామదాస్ పాల్గొని మాట్లాడారు .ఈనెల 8వ తేదీన పాలేరులో ఐఎఫ్టియు ఏరియా రెండవ మహాసభ ల ద్వారా కార్మికులు తమ హక్కుల రక్షణ కోసం కార్మిక వర్గం ఏ విధమైనట్టు పోరాటాలు నిర్వహించాలి రాజకీయంగా చైతన్యవంతం కావడం కోసం ఈ సభల ద్వారా నేర్చుకుంటారని అన్నారు. ఈ మహాసభలో ఖమ్మం రూరల్ ,తిరుమల పాలెం, ముదిగొండ, నేలకొండపల్లి, కూసుమంచి ,మండలాలలోని ,భవన నిర్మాణ ఆటో, హమాలి, గవర్నమెంట్ హాస్పిటల్ కాంట్రాక్టు కార్మికులు, గ్రామపంచాయతీ, ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికులు ,తదితరులు పాల్గొంటారని అన్నారు.

ఈ మహాసభ ప్రారంభోపన్యాసకులుగా ,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ,ఏ వెంకన్న గారు ,ముఖ్య వ్యక్తులుగా ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ,జి. రామయ్య గారు పాల్గొని ఉపన్యసిస్తారని తెలిపారు. ఈ మహాసభ విజయవంతం కై కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు పెదపాక వెంకన్న, నవీలే శ్రీనివాసలు, సాలయ్య జనర్దన్ దాసరి వంశీ, సైదులు వెంకట్ సట్టుశీను నాగరాజు మంగయ్య నజీరు ,తదితరులు పాల్గొన్నారు.

## అందుగుల గ్రామంలో అభయ ఆంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవం



కల్వకుర్తి నియోజకవర్గం (ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు)

మాడ్గుల మండలం అందుగుల గ్రామ ప్రజలందరి సమక్షంలో అభయాంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవాల సందర్భంగా వేద పండితులచే ఆఖండ దీపారాధన గణపతి పూజ పుణ్య వాచనం పంచామృత అభిషేకం సింధూర లేవనం అగ్ని ప్రతిష్ట నవగ్రహ హెూమం నిర్వహించి పదాంతరం ఘనంగా శ్రీ సీతారాముల కల్యాణ మహెూత్సవం నిర్వహించి అనంతరం మహా మంగళహారతి నిర్వహించి సాయంత్రం ఘనంగా స్వామివారిని ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వేద పండితులు తిరుమల నరసింహ చారి సుధీర్ మరియు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జయలక్ష్మి రాజు గారు తాజా ఉపసర్పంచ్ బండ్లపల్లి మధు మరియు పాలకవర్గ సభ్యులు ఆలయ సభ్యులు అందుగుల వెంకటయ్య ప్రజాపతి దామర్ల వెంకటయ్య ప్రజాపతి ఊరే కృష్ణయ్య అందుగుల శ్రీను ముచ్చర్ల వెంకటయ్య మారుపాకుల పెంటయ్య మారుపాకుల రమేష్ దామర్ల శ్రీరాములు బైకని అంజయ్య సత్యనారాయణ సత్యనారాయణ మల్లేష్ కొండల్ మహేష్ శ్రీను బషీరుద్దీన్ జంగయ్య రవి సంతోష్ గ్రామ పెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొని ఈకార్యక్రమం దిగ్విజయవంతం చేయడం జరిగింది.

## కార్మికుల జీతాల కోసం అష్టకష్టాలు పడుతున్న కార్యదర్శులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

రాష్ట్రంలో నేడు గ్రామ పంచాయతీల పరిస్థితి అధ్వానంగా మారాయనే చెప్పవచ్చు. గత కొద్ది నెలలుగా 15వ ఫైనాన్స్, ఎస్.ఎస్.సి నిధులు రాకపోవడంతో అచ్చంపేట నియోజకవర్గంలో అన్ని మండలాల్లో అన్న అన్ని గ్రామ పంచాయతీలు పరిస్థితి ఇబ్బందికరంగా మారి అప్పులు పాలవుతున్నాయి.జనవరి నాటికి సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. ప్రత్యేక అధికారుల పాలనలో నిధుల కొరతతో పచ్చని పల్లెల్లో పరిశుద్ధ పనులు సైతం నామమాత్రంగానే కొనసాగుతున్నాయి. పనులైతే కావాలే కానీ పైసల్ లేవాయే అన్న చందంగా ప్రస్తుతం గ్రామ పంచాయతీలా పరిస్థితి నెలకొంది.

అప్పుల కుప్పగా గ్రామ పంచాయతీలు

గత కొద్ది నెలలుగా గ్రామ పంచాయతీ నిధులు రాకపోయినప్పటికీ సర్పంచులు తమ పదవి కాలంలో తమ పరువును నిలుపుకోవడం కోసం జేబులో నుంచి డబ్బులు పెట్టి గ్రామ పంచాయతీ ఖర్చులు సిబ్బంది, కార్మికుల జీతాలు చెల్లించారు. సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలనలో నిధులు లేక బిల్లులు రాకపోవడంతో పాటు పూర్తి స్థాయి పన్నులు వసూళ్లు కాకపోవడంతో సిబ్బంది, కార్మికులు జీతాలు చెల్లించడం కోసం గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పు చేసి మరి జీతాలు చెల్లించాగా చిన్న చిన్న గ్రామ పంచాయతీలో నిధులు లేక రెండు మూడు నెలలుగా సిబ్బందికి




కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది.

చిన్న ప్రాణం - పెద్ద పనులు..కక్కలేక మింగలేక పరిస్థితుల గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్నారు. మండలంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు చాలీచాలని జీతాలతో మరికొంతమంది అవుట్సోర్సింగ్ పద్ధతి ద్వారా పనిచేస్తున్నటువంటి పంచాయతీ కార్యదర్శులు గత ఎనిమిది నెలలుగా అటు జీతాలు రాక కుటుంబం భారలు మోస్తూనే.. ఇటు నిధులు లేకున్నా గ్రామ పంచాయతీ మెయింటెనెన్స్‌ల కోసం చిన్న ప్రాణాలకు పెద్ద పనులు అనే విధంగా అష్టకష్టాలు పడుతున్నారు. సకాలంలో నిధులు మంజూరు చేయాలి - ఎంపీఓ వెంకటయ్యప్రభుత్వం వెంటనే కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్న నిధులను సకాలంలో చెల్లిస్తే గ్రామాల్లో అభివృద్ధి పనులు సజావుగా సాగుతాయని కావున ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామ గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు.

# గోరిగడ్డ తండాపై విద్యుత్ ఏఈ చిన్నచూపు...

గిరిజన తండాలపై విద్యుత్ ఏఈ నిర్లక్ష్యం సరికాదు

తాండలో విద్యుత్ పోకుండా, పొలాల దగ్గర స్తంభాలకు సంబంధించిన వైర్ వెంటనే వేయాలి

గోరిగడ్డ తండాలో కర్రలే విద్యుత్ స్తంభాలు

మండల కాంగ్రెస్ ఎస్టి సెల్ అధ్యక్షులు రాంచందర్ నాయక్











కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం కుసుమ సముద్రం గ్రామ పరిధిలోని గోరిగడ్డ తండాలో గిరిజనులు కరెంటు లేక సమయానికి విద్యుత్ కోతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏఈ సాయి కృష్ణపై మండల కాంగ్రెస్ ఎస్టి సెల్ అధ్యక్షులు రాంచందర్ నాయక్ మండిపడ్డారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి పొలాల దగ్గర స్తంబాలు లేక కర్రలే విద్యుత్ స్తంబాలుగా ఏర్పాటు చేసుకొని వ్యవసాయం చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణభయంతో రైతులు ఈ సమస్య పలుమార్లు చెప్పగా విద్యుత్ ఏఈ నిర్లక్ష్యం వహిస్తున్నాడని అన్నారు. తండాలో కరెంటు వసతి లేక గతంలో ఉన్నత అధికారుల దృష్టి కూడా తీసుకెళ్లడం జరిగింది. ప్రజాప్రతినిధుల దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది. కానీ ఈ సమస్య పరిష్కరించడం లేదు. ముఖ్యంగా తండాలో పొలాల దగ్గర స్తంభాలు వేయాలి. అదేవిధంగా గాలివానకు కర్రలు వెంటనే తెగిపోవడం కరెంటు పోవడం తీవ్ర ఇబ్బందులు నెలకొన్నాయని తెలిపారు. మాకు స్తంబాలు లేక తీవ్ర ఇబ్బందులు పడవలసిన అవసరం ఉందని అధికారులు వెంటనే ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి ఈ సమస్య పరిష్కరించాలని అన్నారు. లేని పక్షంలో రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు...

## 1000 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం,11 లీటర్లు గుడుంబా స్వాధీనం రామగుండం టాస్క్ ఫోర్స్ పోలీసులు.



ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల జిల్లా.నేన్నెల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆవడం ప్రాంతం లో గుడుంబా తయారు చేస్తున్నారు అనే పక్కా సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ సిబ్బంది తో తనిఖీ చేయగా అక్కడ సుమారు 11 లీటర్లు గుడుంబా, 1000 లీటర్లు గుడుంబా తయారీకి సిద్ధం గా ఉన్న బెల్లం పానకం గుర్తించినారు సంఘటన స్థలంలో ముప్పిడి శ్రీనివాస్ బొలిశెట్టి జనార్ధన్.ను విచారించగా, తార వద్ద గత.కొన్ని రోజులుగా గుడుంబా తయారు చేస్తున్నానని నిందితులు పేర్కొన్నారు.నిందితున్ని విచారణ నిమిత్తం నెన్నల పోలీస్ స్టేషన్ తరలించారు.

## చౌటుప్పల్ పాటి మిది ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సంబరాలు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

హనుమాన్ జయంతి సందర్భంగా చౌటుప్పల్ పాటి మీది ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించడం జరిగింది. పర్యావరణాన్ని కాపాడే విదంగా చెట్ల పంపిణీ మరియు అన్నదానం కార్యక్రమం ప్రతి సంవత్సరంలాగనే ఈ సంవత్సరం కూడ అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చౌటుప్పల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ మరియు చౌటుప్పల్ నాయకులు పబ్బు రాజు గౌడ్ ఆలయ కమిటీ అధ్యక్షులు సంధగాళ్ళ నాగరాజు గౌడ్ ప్రధాన కార్యదర్శి ఉడుగు రమేష్ గౌడ్ 14వార్డు కౌన్సిలర్ సందగాళ్ళ విజయ సతీష్ గౌడ్ చౌటుప్పల్ ప్రముఖులు మంచికంటి భాస్కర్ గుప్త ఉడుగు శ్రీనుగౌడ్ బత్తుల విప్లవ్ గౌడ్ మొగుదల రమేష్ గౌడ్ ఉడుగు మల్లేష్ గౌడ్ తాండూరి పరమేశ్ బొడిగే బాలకృష్ణ దేపరాజు ముదిరాజ్ గుజ్జల సురేందర్ రెడ్డి పాశం సంజయ్ బాబు చెర్కు లింగస్వామి బొబ్బిళ్ళ రాజేందర్ ముదిరాజ్ తూర్పునూరి నర్సింహ గౌడ్ ఉడుగు శ్రీశైలం ఆలయ కమిటీ సభ్యులు చెవగోని మహేష్ గౌడ్ సుర్వి బాలరాజు తూర్పునూరి లింగస్వామి మునుకుంట్ల శేకర్ పబ్బు శ్రీకాంత్ శివ సాయికిరణ్ పరమేశ్ గౌడ్ ఆలయ ప్రధాన అర్చకులు పెద్ది సుధాకర్ శర్మ పెద్ది కిషోర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## విత్తన షాపులను విస్తృత తనిఖీలు చేసిన టాస్క్ ఫోర్స్ టీం

ప్రజా గొంతుక ప్రతినిధి శాయంపేట జూన్ 01



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో చుట్టుపక్కల గ్రామాలలో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఆదేశాల మేరకు రెవెన్యూ , వ్యవసాయ ,పోలీసు శాఖలు మండల టాస్క్ ఫోర్స్ టీం గా ఏర్పడి విత్తన మరియు ఫర్టిలైజర్ షాపులను విస్తృతంగా తనిఖీ చేశారు షాపులలోని రిజిస్టర్ లను బిల్ బుక్కులను మరియు లైసెన్సులను పరిశీలించారు స్టాక్ బోర్డులు ఏర్పాటు చేసుకొని గరిష్ట ధర కంటే మించి అమ్మ రాదని కల్తీ విత్తనాలు అమ్మినచో షాపు లైసెన్సు రద్దు చేస్తామని షాపు యజమానులకు సూచించారు మరియు రైతులు విత్తనాలు లైసెన్స్ కలిగిన డీలర్ దగ్గర మాత్రమే కనుగోలు చేయవలెను ప్రతి రైతు కనుగోలు చేసిన రశీదు తీసుకొని పంట అయిపోయేంతవరకు రశీదు భద్రపరచుకొనవలెను షాపులలో లూజు విత్తనాలు కల్తీ విత్తనాలు గరిష్ట ధరలకు మించి అమ్మిన తప్పకుండా రైతులు వ్యవసాయ అధికారికి తెలియజేయగలరు అని రైతులకు సూచించారు..

## గుడుంబా తయారీ స్థావరాలపై ఎక్సైజ్ శాఖ దాడులు



ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 01/06

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో

ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్, వరంగల్ అసిస్టెంట్ కమిషనర్, వరంగల్ జిల్లా ప్రొహిబిషన్, వరంగల్ రూరల్ ఎక్సైజ్ అధికారి ఆదేశానుసారం గుడంబాను తయారీని పూర్తిగా నిర్మూలించేందుకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం మండలంలోని గంగిరేణి గూడెం, సూర్య నాయక్ తండ, కాట్రపల్లి గ్రామాలలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు పరకాల రూరల్ ఎక్సైజ్ సీఐ తాతాజీ పేర్కొన్నారు.గుగులోతు రామన్ అనే వ్యక్తిని అరెస్టు చేసి 20 లీటర్ల గుడంబాను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఎనిమిది వందల లీటర్ల గుడుంబా తయారకు నిలువ ఉంచిన బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణాచారి, కానిస్టేబుల్ సత్తయ్య, ప్రశాంత్, వరుణ్ రెడ్డి పాల్గొన్నట్లు తెలిపారు.

## వామ్మో జూన్ వచ్చేసింది...




ఫీజుల భారం..మొదలయ్యింది..!

బడి ఫీజుల మాట వింటేనే భయపడుతున్న తల్లిదండ్రులు

సంపాదనలో సగం మేరకు బడి ఫీజులకే మాయం

ఫీజుల నియంత్రణకు పలువురి డిమాండ్

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

పేద, మధ్యతరగతి కుటుంబాలు జూన్ వచ్చిందంటేనే భయపడిపోతున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం అవు తుందని తలుచుకుంటేనే తల్లిదండ్రుల్లో గుబులు మొదలవుతుంది. నాలుగేళ్ల పిల్లాడు ఎల్ కెజిలో చేరాలంటే అక్షరాలా రూ.25 వేలు చెల్లించాల్సిందే. ఇది కేవలం ట్యూషన్ ఫీజు మాత్రమే, దీంతో పాటు డొనేషన్, బిల్డింగ్ ఫండ్, రిజి స్ట్రేషన్ ఫీజు, అడ్మిషన్ ఫీజు, రవాణా, యూనిఫాం, పుస్తకాలు, పెన్నుల ఖర్చులు అదనం. అంతా కలిపి ఒక్కొ పిల్లాడు ఎల్కెజి పూర్తి చేయడానికి రూ.50 వేలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తోంది. తరగతి పెరిగే కొద్దీ ఈ ఫీజులు కూడా పెరిగిపోతుంటాయి, పదో తరగతి చదవడానికి రూ.లక్షన్న రకు పైగా ఖర్చు చేయక తప్పడం లేదు. విద్య పేరిట కార్పొరేట్ సంస్థలు చేస్తున్న వ్యాపారానికి అడ్డూఅదుపు లేకుండా పోయింది. ఫీజులు చెబితేనే విద్యార్థుల తల్లితంద్రుల ఫ్యూజులు ఎగిరిపోయే పరిస్థితి నెలకొంది. ఏటా జూన్లో ఇదే పరిస్థితి ఉన్నా ఇందుకోసం తల్లిదండ్రులు ఆదాయంలో 59శాతం ఖర్చు చేస్తున్నారు. ప్రతి ఏటా 10 శాతానికి పైగా ఫీజులు పెరుగు తున్నాయి. కార్పొరేట్ స్కూళ్లలో ఎలెకెజికి రూ.25వేలు, 6వ తరగతి నుంచి పాఠశాల ఏ సీటు కావాలన్నా కనీసం రూ. అర లక్ష ఖర్చు చేయాల్సి వస్తోంది. సంపాదనలో సగం మేరకు ఫీజులకే.. పేద, మధ్య తరగతి కుటుంబాల్లో తల్లిదండ్రుల సంపాదనలో ప్రతి నెల సగం డబ్బులు బడి ఫీజులకే ఖర్చు అవుతుందంటే ఆశ్చర్యం లేదు. జ్రూరీన్ నెల 12వ తేదీ నుండి పాఠశాలలు ప్రారంభం అవుతున్నాయనే మాట వింటేనే మిడిల్ క్లాస్ కుటుంబాలు ఇప్పటి నుండే అప్పుల కోసం ప్రయత్నం చేస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల ఫీజులతో పాటు పాఠశాలల్లో యూనిఫాం, డైరీ, టై, బెల్ట్, బూట్లు అంటూ అధిక మొత్తంలో తల్లిదండ్రుల నుండి లాగుతున్నారు. ఫీజుల నియంత్రణపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.. ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలో ఫీజులపై ప్రభుత్వం నియంత్రణ తీసుకువచ్చే వీధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పాఠశాలలో నియమించే పేరెంట్స్ కమిటీలో కూడా పాఠశాలల యాజమాన్యం అనేక తప్పిదాలకు పాల్పడుతుంది. పాఠశాల యాజమాన్యంకు అనుకూలంగా ఉన్న వారిని పేరెంట్స్ కమిటీ సభ్యులుగా నియామకం చేసి ఎలాంటి సమావే శాలు నిర్వహించకుండానే పేరెంట్స్ కమిటీ ఆమోదం మేరకే ఫీజులు వసూలు చేయడం జరుగుతుందని అయాయక తల్లిదండ్రులను మోసం చేస్తు న్నారు. విద్యా శాఖ అధికారులు దృష్టి సారించి పాఠశాలలో సౌకర్యాలను పర్యవేక్షించి ఫీజుల నియంత్రణ చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి కార్యకర్తలు సిద్ధంగా ఉండండి






కాబోయే ముఖ్యమంత్రి కి అడ్వాన్స్ శుభాకాంక్షలు తెలియజేసిన

పెద్దపెల్లి టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు సంజయ్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల జిల్లా.హైదరాబాద్. చంద్రబాబు నాయుడు నివాసంలో తెలంగాణ టీడీపీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించినారు మంచిర్యాల జిల్లా నుండి పెద్దపల్లి టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు సంజయ్ కుమార్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ టీడీపీ బలోపేతం చేయడానికి నా వంతుగా పార్టీ కార్యకర్తల కూ అన్ని విధాలా సహకారం అందిస్తాను అని నాయకులకూరానున్న స్థానిక సంస్థల ఎన్నికలకూ పార్టీ సిద్ధం గా ఉండాలి అని రెండు రాష్టాలో టీడీపీ రానున్న రోజుల్లో బలమైన పాత్ర పోసిస్తుంది అని చంద్రబాబు నాయుడు ఏపీ.ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం తర్వాత మరో సారి ముఖ్య నాయకుల సమావేశం ఉంటుంది అని అన్నారు. ఈ సందర్భంగా పేర్కొన్నారు..

## హనుమాన్ జయంతి వేడుకలలో పాల్గొన్న హాలియా మున్సిపాలిటీ చైర్మన్ ఎడవెల్లి అనుపమా నరేందర్ రెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్//నల్లగొండ జిల్లా//నాగార్జున సాగర్ నియోజక వర్గం// హాలియా//

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన హాలియా మున్సిపాలిటీ చైర్మన్ ఎడవెల్లి అనుపమా నరేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మోహన్ రావు ,ట్రెజరరీ రేపాల వెంకన్న ,మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ ,మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి, నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్ యాదవ్ చిట్టిపోలు యాదగిరి , శ్రీను ,బచ్చు శ్రీనివాస్,మంచుకొండ శ్రీను ,సుధాకర్ రెడ్డి, అర్చకులు ,భక్తులు , పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## మూతపడిన ప్రాథమిక పాఠశాలను పున ప్రారంభించండి




ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం కొరివెనిగూడెం ప్రాథమిక పాఠశాల గత కొన్నిసంవత్సరాలుగ మూత పడి ఉన్నది గ్రామ పాఠశాలలో మన తల్లిదండ్రులు మరియుమేము అందరం నిరంతర విద్యను చదువుకుంటు ఉండేవారము అనివార్యకారణాలమన గ్రామ పాఠశాల మూత చేయడం జరిగింది. అయితే ఈ రోజుల్లో కార్పొరెట్ స్కూళ్ళలో చదివివ్వాలంటేగ్రామంలో ఉన్నసామాన్య కుటుంబాలు చాల ఇబ్బందులు పడుతున్నారు మరియు అధిక ఫీజులు కట్టకపోతే స్కూలుకి వెళ్ళె పరిస్థితి లేదుకావున మండల విద్య అధికారి దయవుంచి గ్రామస్తుల నిర్ణయంమేరుకు మా గ్రామ పాఠశాలను పునః ప్రారభించాలని మండల విద్యాధికారి ఎంఈవో ని గ్రామస్తులు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమములో యడవల్లి శ్రీనివాస్,పేర్ల రవి,గట్టిగుండ్ల శంకర్,సీత శేఖర్,దైద లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేముల వీరేశం కు శాలువతో సన్మానం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుక జరుపుకోవడం జరిగింది. మరియు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం జన్మదిన సందర్భంగా వీరేశం హైదరాబాదులో గల ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని మరియు రాష్ట్ర గవర్నర్ ను కలిసి ఆశీర్వాదం తీసుకొని నకిరేకల్ వెళ్లే క్రమంలో చౌటుప్పల్ పట్టణంలో శాలువాతో సత్కరించి మెమొంటో ఇవ్వనైనది.మునుగోడు ప్రజల తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది డిసిసిబి మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్. చౌటుప్పల్ మండల పరిషత్ అధ్యక్షులు తాడూరు వెంకటరెడ్డి జిల్లా ప్రాదేశిక నెంబర్ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజుగౌడ్ బ్లాక్ మండల అధ్యక్షులు టౌన్ అధ్యక్షులు. మల్కాపురం ఆందోల్ మైసమ్మ మాజీ చైర్మన్ సిద్దిపేట చంద్రశేఖర్ రెడ్డి మాజీ సర్పంచ్ సంజయ్ బాబు శ్రీరామ కూరగాయల కమిటీ చైర్మన్ పిల్లలమర్రి యాదగిరి గోషిక రవి కోడికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్ లో హనుమాన్ జయంతి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

హనుమాన్ జయంతి పురస్కరించుకొని చౌటుప్పల్ పట్టణం హనుమాన్ నగర్లో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఉదయం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేయడం జరిగింది. శనివారం సాయంత్రం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు భీమిడి మోహన్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ బత్తుల శ్రీశైలం, స్థానిక కౌన్సిలర్ కంశెట్టి శైలజ భాస్కర్ మరియు పోలోజి శ్రీధర్ బాబు, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుర్రం వెంకటేశం, నాంపల్లి అంజయ్య, నాను నాయక్, శంకర్ నాయక్, కాసోజు యాదయ్య చారి, కాసోజు లింగాచారి, సప్పిడి శ్రీనివాసరెడ్డి , చాపరాల సీతారామస్వామి, భీమిడి రామ్ రెడ్డి, ఎల్లంకి ఎల్లయ్య, సప్పిడి పాపిరెడ్డి, పబ్బు వినోద్, కంచర్ల వెంకట్ రెడ్డి, వంగాల రమాకాంత్ గౌడ్, పివాడ ప్రేమ్ కుమార్, కుంటల శశికాంత్, కాసోజు మధు, కాసోజు శివ, కాసోజు గోపి, బొజ్జ యాదగిరి, బొజ్జ రాజు, బకన్న గారి రోహిత్ తదితరులు పాల్గొన్నారు

## రిటైర్డ్ పోలీసులను సత్కరించిన జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి



ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులను సత్కరించిన జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన వెంటకేశ్వర్ రెడ్డి, ఏఎస్సై పానగల్ పిఎస్ ఎస్. గోపాలరెడ్డి,ఏఎస్సై మదానాపూర్పిఎస్ఎం.చెన్నయ్య,హెడ్ కానిస్టేబుల్ పెద్దామందడి పిఎస్ ఈ రోజు జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. నిన్నటితో తమ సర్వీస్ ను ముగించుకొని పదవీ విరమణ పొందడం జరిగింది.గత 35 సంవత్సరాల 4 నెలల 27రోజులు క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఈ ముగ్గురు అధికారులనుఎస్పీప్రత్యేకంగాఅభినందించారు.పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు.అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబాల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు.భవిష్యత్తులో ఏ విధమైన సహాయంకావాలన్నావెంటనేతమనుసంప్రదించాలనివారికితెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్మెంట్ పొందిన వారి కుటుంబ సభ్యులు ఎస్పీ వీర రెడ్డి డి.ఎస్.పి జె.వెంకటేశ్వరరావు రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పల్నాయుడు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## చేనేత సంఘం సమావేశానికి కార్మికులు అందరూ హాజరు కావలెను

చేనేత సంఘం మాజీ అధ్యక్షులు బాసని చంద్రప్రకాష్

ప్రజా గొంతుక ప్రతినిధి శాయంపేట 01/06




హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో చేనేత ఐక్యవేదిక తెలంగాణ కార్యవర్గం సోమవారం శాయంపేట చేనేత సంఘాన్ని సందర్శించనున్నట్లు చేనేత మాజీ అధ్యక్షులు బాసని చంద్రప్రకాష్ తెలిపారు సంఘం సభ్యులు,పద్మశాలీలు హాజరుకావాలని కోరారు సంఘం సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లనున్నట్టు తెలిపారు. ఈజీఎస్ ద్వారా సభ్యులకు పని కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు సంఘంలో పేరుకుపోయిన బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

# దేశంలో తెలంగాణా రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపిన వ్యక్తి కేసీఆర్

– హం సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తెలంగాణ ఉద్యమకారులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహమ్మద్ యాకూబ్ పాషా




ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

దేశంలో తెలంగాణా రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపిన వ్యక్తి కేసీఆర్ అని హం సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తెలంగాణ ఉద్యమకారులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహమ్మద్ యాకూబ్ పాషా అన్నారు.ఉద్యమ కాలం నాటి జ్ఞాపకాలను తలచుకొంటూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో భాగంగా కెసిఆర్ పిలుపుతో ప్రతి కార్యక్రమంలో చాలా చురుగ్గా పాల్గొనగా అప్పుడు కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన సమయంలో తెలంగాణలో ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న సమయంలో అప్పుడు వారి స్వగ్రామం నర్మెట్ట మండలం కన్నెబోయిన గూడెం నుండి జనగామ చౌరస్తా వరకు గ్రామంలో పెద్దలు యువకులు మహిళలు అన్ని సంఘాల ప్రతినిధులు తో కలిసి దాదాపు 500 మంది జనాభాతో పాదయాత్ర నిర్వహించడంలో వారు ప్రత్యేక పాత్ర పోషించారు.జనగామ చౌరస్తాలో అప్పటి జేఏసీ ఆధ్వర్యంలో ప్రతీ కార్యక్రమంలో పాల్గొంటూ రిలే నిరాహార దీక్ష కూడా చేశారు.ఒకటి కాదు రెండు కాదు ఇటు జనగామ జేఏసీ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతి ఉద్యమ కార్యక్రమంలో పాల్గొంటూ వారి వ్యాపారాన్ని సైతం పక్కనపెట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు ప్రతి కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం వచ్చాక కేసీఆర్ ప్రవేశ పెట్టిన వ్యవసాయానికి ఉచిత 24 గంటల కరెంటు,కాలువల ద్వారా నీళ్లు అందించి వ్యవసాయ రంగాన్ని చాలా అద్భుతంగా ముందుకు తీసుకువెళ్లారు.ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఈ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఒక ఆదర్శంగా నిలిపారు.పార్టీలో ఎలాంటి పదవులు దక్కకపోయినా మొదటి నుండి టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా ఇప్పటివరకు చాలా క్రమశిక్షణతో ఉన్నారు.రాబోయే రోజులలో కూడా ప్రజల్లో ఉంటూ ప్రజల పక్షాన పోరాడుతూ పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో పాల్గొంటానని వారు తెలిపారు.అలాగే తెలంగాణ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమత్ మహాయాగం



ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్:

జమ్మికుంట పట్టణంలోని 24 వ వార్డు లో గల శ్రీ సంజీవని ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవంలో భాగంగా వార్డు కౌన్సిలర్ సాయిని రమ ఆధ్వర్యంలో దేవాలయంలో ఆంజనేయ స్వామికి అభిషేక కార్యక్రమం హనుమత్ మహాయాగం ఘనంగా నిర్వహించడం జరిగింది అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది జయంతి ఉత్సవానికి వార్డు ప్రజలు పట్టణ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు సాయిని రవి మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ హనుమాన్ దారణ స్వాములకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సాయిని రమ కుమారస్వామి రవి పిట్టల రమేష్ ఆకుల రాజేందర్ బొల్లు శ్రీనివాస్ పసుపునుటి శంకర్ సతీష్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// వెంకటాపురం

**ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని చేయూత ఫౌండేషన్ కార్యాలయం నందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భద్రాచలం రెడ్ క్రాస్ సొసైటీ వారికి 30 యూనిట్ల రక్తం గర్భిణీ స్త్రీలు మరియు రక్తహీనత వ్యాధి గల పిల్లల కొరకు అత్యవసర రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వెంకటాపురం డిప్యూటీ తహసిల్దార్ మహేందర్ మరియు ఏఈ సునీల్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ సిబ్బంది రక్తదానం చేశారు ఈ కార్యక్రమంలో కిషోర్ గోపి గుండమల్ల మధు తన్నీరు గోపి స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు సాయి ప్రకాష్ రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సందీప్ బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ ఆది మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.**



## తెలంగాణ ఉద్యమకారులపై పెట్టిన కేసులను ఎత్తివేస్తాం



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

ప్రజా గొంతుక ప్రతినిధి శాయంపేట 01/06

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం లోని సెంటర్లో ఏర్పాటుచేసిన ఎన్ఎస్ఆర్ మిల్క్ పార్లర్ ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ తెలంగాణ అవతరణ ఉత్సవాలకు హాజరుకానునట్లు తెలిపారు అలాగే అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకునే విధంగా తెలంగాణ గీతాన్ని ట్యాంక్ బండ్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నట్లు తెలిపారు మరియు రాష్ట్ర సాధనలో మరణించిన వారి కుటుంబ సభ్యులను సన్మానించనున్నట్లు వారి కుటుంబాలకు అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలంగాణ ఉద్యమకారులపై పెట్టిన కేసులను అసెంబ్లీలో తీర్మానం చేసి ఎత్తివేసే విధంగా చర్యలు చేపడతామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఆర్ అధినేత సంపత్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఎంపీటీసీ బాసని చంద్రప్రకాష్ ,మాజీ జెడ్పిటిసి చల్ల చక్రపాణి నాయకులు చిందం రవి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// వెంకటాపురం

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని చేయూత ఫౌండేషన్ కార్యాలయం నందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భద్రాచలం రెడ్ క్రాస్ సొసైటీ వారికి 30 యూనిట్ల రక్తం గర్భిణీ స్త్రీలు మరియు రక్తహీనత వ్యాధి గల పిల్లల కొరకు అత్యవసర రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వెంకటాపురం డిప్యూటీ తహసిల్దార్ మహేందర్ మరియు ఏఈ సునీల్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ సిబ్బంది రక్తదానం చేశారు ఈ కార్యక్రమంలో కిషోర్ గోపి గుండమల్ల మధు తన్నీరు గోపి స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు సాయి ప్రకాష్ రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సందీప్ బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ ఆది మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్:

2000-2001 సంవత్సరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పూర్వ ఉపాధ్యాయులు హెడ్మాస్టర్ దేవేందర్ రెడ్డి,విటల్ రావు, మహిపాల్ రెడ్డి సార్, సారయ్య సార్ శ్రీనివాస్ సార్ అదే విధంగా ప్రస్తుత కోరపల్లి హై స్కూల్ హెడ్మాస్టర్ అయినటువంటి సమ్మయ్య సార్ పూర్వ విద్యార్థులు దొగ్గల భాస్కర్ యాదగిరి వీరస్వామి నరేష్ పైడిపల్లి రమేష్ మధుకర్ మొండయ్య నాగరాజు సునీత సుజాత మమత ప్రశాంత నాగలక్ష్మి త్రివేణి రజిత మరియు పూర్వ విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి బ్యాచ్ 2000 2001 సంవత్సరం నాటి విద్యార్థులందరూ పాల్గొని ఈ యొక్క గెట్ టుగెదర్ పార్టీలో పాల్గొని తమ విలువైన బాల్యం నాటి అనుభవాలను తెలుపుకుంటూ ప్రస్తుతం జీవితాన్ని ఎలా కొనసాగిస్తారు అనే తీరును తెలుపుతూ తమ అనుభవాలను తమ సూచనలను తెలిపి గురువుల అనుభవాలను ప్రస్తుతం ఉన్నటువంటి జనరేషన్ అనుసరించి మీ పిల్లలను మంచి మార్గంలో పెంచాలి అనే సూచనలు తెలిపి తమ యొక్క అనుభూతులను

# ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడతారా






**- సిపిఎం మండల కార్యదర్శి సాధం రమేష్**

ప్రజా గొంతుక ప్రతినిధి/చిల్పూర్:

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడతారా అని సిపిఎం మండల కార్యదర్శి సాధం రమేష్ అన్నారు.ఇటీవల మండల తాసిల్దార్ ను అక్రమ రిజిస్ట్రేషన్ భూ సమస్యలపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా దురుసుగా ప్రవర్తించి అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తూ తనపై అక్రమ కేసులు పెట్టడాన్ని అన్ని రాజకీయ పార్టీలలో ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని కోరారు.మండల వ్యాప్తంగా రైతులవి అనేక సమస్యలున్నాయని,అక్రమ రిజిస్ట్రేషన్ చేసినట్లుగానే మిగతా రైతులకు కూడా సరైనటువంటి పత్రాలు ఉన్నవారివి వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేశారు.మండలంలో వందలాది మంది రైతులు సరైన పత్రాలు ఉన్న కూడా ఆఫీసు చుట్టూ నెలల తరబడి తిరుగుతున్నా,వారిని పట్టించుకోకుండా అధికార పార్టీ కి తొత్తుగా వ్యవహరిస్తూ రైతులకు సరైన న్యాయం చేయకుండా డబ్బులు ఇచ్చిన వారికి రిజిస్ట్రేషన్ చేస్తూ డబ్బులు ఇవ్వనటువంటి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని,బ్యాంకు రుణాల కోసం అవసరమైన పోలియో పహానిలు ఇవ్వడానికి కూడా రైతులు దగ్గర నుంచి మండల తహసిల్దార్ ఆఫీస్ లో డబ్బులు డిమాండ్ చేస్తున్నారని,అలాగే చదువుకునే విద్యార్థులకు కులము, ఆదాయం,నివాసం సంబంధిత సర్టిఫికెట్స్ సకాలంలో ఇవ్వకుండా అనేకమంది విద్యార్థులు ఇబ్బందుల గురి చేస్తున్నారని అన్నారు.చేసినటువంటి తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారని,కానీ ఇలాంటి అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని,మండలంలోని ప్రజా సమస్యలపై రైతు సమస్యలపై నిత్యం పోరాటాలు చేస్తూనే ఉంటానన్నారు.మండలంలోని తాసిల్దార్ వల్ల ఇబ్బందులకు గురైనటువంటి రైతులందరి తరపున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం అన్నారు.

# ఐక్యతకు నిదర్శనం గ్రామదేవతల పండుగలుఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి





ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

గ్రామాలలో జరుపుకునే గ్రామ దేవతల పండుగలు గ్రామంలోని ప్రజలందరికీ ఐక్యతను చాటుతాయని, కలిసికట్టుగా అందరూ నిర్వహించుకునే పండుగలు గ్రామ ప్రజల ఐక్యతను చాటుతాయని ఆయన అన్నారు. శనివారం ఖిల్లా ఘనపురం మండలం మామిడిమడ గ్రామంలో నిర్వహించిన కోట మైసమ్మ దేవాలయ ఉత్సవాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మైసమ్మకు మహిళలు బోనాలు సమర్పించే కార్యక్రమంలో పాల్గొని బోనాలెత్తిన మహిళలతో పాటు ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు.ఆలయంలోని మైసమ్మకు ఆయన కొబ్బరికాయలు కొట్టినైవేద్యాన్నిసమర్పించారు.అనంతరంఎమ్మెల్యేమాట్లాడుతూగ్రామస్తులందరూ ఐక్యంగా ఉండాలని ఐక్యమత్యంతోనే ఎటువంటి అభివృద్ధిపనులైనచేసుకోవచ్చనిఆయనసూచించారుఈకార్యక్రమంలో మండల నాయకులు వెంకట్రావు సాయి చరణ్ రెడ్డి గ్రామ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రైతులను కలిసిన వ్యవసాయ అధికారులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

మధిర మండలఓ లో ఏ డి ఏ కొంగర వెంకటేశ్వరరావు ఏవో డీఎంకే శ్రీనివాసరావు క్లస్టర్ ఏఈఓ అమృత మరియు ఖమ్మంపాడు సొసైటీ సీఈవో ఖమ్మంపాడు మరియు చిలుకూరు గ్రామంలో సొసైటీ ద్వారా జీలుగులు పొందిన రైతులను కలవడం జరిగింది. అట్టి రైతుల వివరాలు సేకరించగా వారు తాము సాగు చేస్తున్న మాగాణి మరియు మెట్ట పొలాల్లో అవసరమైన జీలుగ విత్తనాలు తీసుకోవడం జరిగింది మరియు వారి వద్ద పట్టి జీలుగు సంచులు గుర్తించడం జరిగింది. ఖమ్మంపాడు సొసైటీ ద్వారా మొత్తం 505 మంది రైతులకు 833 పొందడం జరిగింది. అట్టి వివరాలు కొనుగోలు రిజిస్టర్లో మరియు టి సీడ్ పోర్టల్ లో ఆన్లైన్ చేసి అమ్మడం జరిగింది. మధిర మండలానికి సరిహద్దులో ఉన్న గ్రామ రైతులకు గ్రామాలు (శివాపురం, దోడదేవరపాడు, కూడలి, మెట్టగూడెం, జొన్నలగడ్డ, అన్నవరం, నెమలి, కొనిజర్ల రైతులు ఆధార్ కార్డు ఆంధ్రాలో ఉండి, వారి యొక్క భూమి తెలంగాణ రెవిన్యూ గ్రామాలలో ఉండటం వలన వారు జీలుగు విత్తనాలు సొసైటీ ద్వారా పొందడం జరుగుతుంది. అట్టి రైతులకు రైతుబంధు మరియు రైతు బీమా కూడా వర్తించడం జరుగుతుంది. ఆంధ్ర రైతులైన వారికి తెలంగాణ రెవిన్యూ లో భూమి ఉండటం వలన వారికి జీలుగ విత్తనాలు ఇవ్వటం జరిగింది. వారు తెలంగాణ రెవిన్యూ లో సాగు చేస్తున్న పంట




వివరాలను ఆ క్లస్టర్ ఆన్లైన్ లో పంట నమోదు చేయడం జరుగుతుంది. ఎవ్వరైనా సబ్సిడీపై విత్తనాలు తీసుకొని సాగు చేయకపోతే అట్టి వివరాలను పై అధికారులకు తగు చర్యలు కొరకు సిఫారసు చేయడం జరుగుతుంది.

## హనుమాన్ జయంతి ఉత్సవాల్లో యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్



ప్రజా గొంతుకు ప్రతినిధి వినోద్ కుమార్ జూన్ 01

హనుమాన్ జయంతి సందర్భంగా పటాన్ చెరు పట్టణంలోని పలు ఆలయాల్లో ఎం డి ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని ఆలయాలకు వెళ్లి హనుమంతుడిని దర్శించుకున్నారు

## మండుటెండలకు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుడు మృతి

**సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు రక్షణ ఏది?**

**కాంట్రాక్టు కార్మికుడు విధుల్లో మృతిచెందితే పరమర్శించిన నాధుడే లేడు**

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి ) జూన్1 /

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామ పంచాయతీ తిలక్ నగర్ గ్రామ నివాసి మాజీ వార్డు నెంబర్ శివకుమార్ తండ్రి అంతడుపుల శంకర్ గురువారం సింగరేణి కాలరీస్ విధుల్లో భాగంగా బఫెర్స్ ని తయారు చేయడం కు వెళుతుండగా మార్గ మధ్యలోఎండ దెబ్బకు సొమ్మసిల్లి పడిపోవడం జరిగింది. వెంటనే సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రికి తరలించడం జరిగింది. పరిస్థితి విషమించడంతో ఖమ్మం కిమ్స్ ఆసుపత్రికి శుక్రవారం తరలించిన కుటుంబ సభ్యులు. శనివారం ఉదయం అనుకోని రీతిగా ఖమ్మం ఆస్పత్రిలో మృతి చెందిన అంతడుపుల శంకర్. మృతదేహాన్ని తిలక్ నగర్ వారి నివాసానికి తీసుకురావడం జరిగింది. ఆదివారం వారి అంతక్రియలు ఫైవ్ ఇంక్లైన్ మాయాబజార్ లో నిర్వహించడం జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలియజేశారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున బయట ఎవరూ తిరగవద్దని ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని పలువురు సూచించడం జరిగింది. ఎండ తీవ్రతతో సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు కార్మికులకు రక్షణ కరువైంది . రక్షణ చర్యలు చేపడితే ఇటువంటి సంఘటనలు జరగాక పోవచ్చని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా అప్పటికి కాంట్రాక్టర్ స్పందించి కుటుంబానికి తగిన న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

## పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

**- నిబంధనలు ఉల్లంఘిస్తే వాటి గుర్తింపు రద్దు చేయాలని ఏబివిపి ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి కి వినతి**



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జిల్లాలోని వివిధ ప్రవేట్ పాఠశాలలో పాఠ్యపుస్తకాల మరియు యూనిఫామ్స్ పేరుతో విచ్చలవిడిగా దోపిడీ చేస్తున్నారని ఏబివిపి జనగామ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి రాము కి వినతి ఇవ్వడం జరిగింది.తదనంతరం ఏబివిపి జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ సాయి మాట్లాడుతూ జనగామలో ప్రవేట్ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫామ్స్ వారి పాఠశాలలోనే తీసుకోవాలంటూ విద్యార్థులను ఒత్తిడి గురిచేస్తూ వారి యొక్క తల్లిదండ్రుల నుండి విచ్చలవిడిగా దోపిడీకి ఎగబడ్డారని అన్నారు.గవర్నమెంట్ నామ్స్ కి విరుద్ధంగా ఇలా పుస్తకాలు అమ్ముతున్నటువంటి పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని,నిబంధనలు ఉల్లంఘిస్తే వాటి గుర్తింపు రద్దు చేయాలని అన్నారు.డిఇఒ దీనిపై స్పందించి అన్ని పాఠశాలలకు నోటీసు పంపిస్తానని అన్నారని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటుపల్లి కార్తీక్,చిలువేరు హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పూరి సురేష్ శెట్టి సేవలకు గుర్తింపుగా డాక్టరేట్.




**- వనపర్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సురేష్ శెట్టి కి ఘన సన్మానం..**

వనపర్తి జిల్లా : ప్రజా గొంతుక

వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య నాయకులు పూరి సురేష్ శెట్టి డాక్టరేట్ పొందిన సంద ర్భంగా శనివారం వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో షాలువా కప్పి పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అంబటి స్వామి, పూదురు పవన్ కుమార్ లు మాట్లాడుతూ సురేష్ శెట్టి కరోనా కాలం లో ఆయన ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా కరోనా పేషెంట్స్ దగ్గరికి వెళ్లి మాస్కులు, అన్నదానం, శానిటైజర్లు ఉచితంగా పంపిణీ చేశారని వారు చెప్పారు. కృష్ణపట్నం ఆనందయ్య మందును, నిత్యవసర వస్తువులు, పలు రకాల సేవా కార్యక్రమాలు శ్రీ వాసవి సేవా సమితి , వాసవి క్లబ్ ద్వారా సేవలు అందించారని వారు వెల్లడించారు. ఆయన నిస్వార్థ సేవలకు గుర్తింపుగా తమిళనాడులోని ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ యూనివర్సిటీ వారు డాక్టర్ రేట్ పట్టా ఇచ్చి ఆయనను ఘనం సత్కరించారని వారు చెప్పారు. పూరి సురేష్ శెట్టి నిత్యం ప్రజా సేవలో ఉండటం గర్వకారణమని వారు కొనియాడారు. పూరి సురేష్ శెట్టి వనపర్తి ప్రెస్ క్లబ్ కు గౌరవ సలహా దారులుగా సేవలు అందిస్తున్నారని వారు చెప్పారు. భవిష్యత్తు లో ఆయన మరిన్ని సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గంధం రవి, కాటేపాగ ఉస్సేన్, కానమోని ఆంజనేయులు, కార్యదర్శి కడమంచి శేఖర్, సాయి రాం తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు.

## పాముకాటుతో మహిళా మృతి

ప్రజా గొంతుక న్యూస్// జనగామ జిల్లా



నర్మెట్ట మండలంలోని హన్మంతపూర్ గ్రామానికి చెందిన మ్యాక దండవ్వ %ఌ/శీ% స్వామి, వయస్సు:55సం అను ఆమె తన వ్యవసాయ భూమిలో ఆవుల మేత కోసం సోప్ప కోస్తుండగా ప్రమాదవశాత్తు తన కుడి చేతికి పాము కాటు వేయాగ, చికిత్స నిమిత్తం జనగామ జిల్లా హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ అక్కడ మరణించింది. మృతురాలి కొడుకు కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నర్మెట్ట ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేసినారు.

## ప్రమాదవశాత్తు కార్మికుడి మృతి ..........



మనోహరాబాద్ 01జూన్(ప్రజా గొంతుక)

పరిశ్రమలో ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనలో ఓ కార్మికుడు మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ పారిశ్రామిక వాడలో జరిగింది.ఎస్ఐ కరుణాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కాళ్ళకల్ పారిశ్రామిక ప్రాంతంలోని ఎంపిఎల్ స్టీల్ పరిశ్రమలో ఒడిస్సా రాష్ట్రం నింపాడ గ్రామానికి చెందిన అజయ్ కుమార్ రౌత్(46) గత ఐదు సంవత్సరాలుగా పైపులను లోడ్ చేసే కార్మికుడుగా పని చేస్తున్నాడు.కాగా శనివారం ఉదయం సమయంలో డీసీఎం వ్యాన్ లో పైపులను లోడ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు పైపులు కింద పడిపోయాడు.గాయాల పాలైన కార్మికుడు అజయ్ కుమార్ రౌత్ ను చికిత్స కై మేడ్చల్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ అతను మృతి చెందడంతో మృతదేహాన్ని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుడి కుటుంబ సభ్యులు అందుబాటులో లేకపోవడంతో ఫిర్యాదు రాలేదని ఎస్సై తెలిపారు.

## ముచ్చటగా మూడోసారి దేశ ప్రధాని నరేంద్ర మోడీ.

### అత్యధిక మెజార్టీతో ఎన్డీఏ కూటమి గెలుస్తుంది.

### బిజెపి ఓ బి సి మెచ్చ సోషల్ మీడియా స్టేట్ కన్వీనర్ సారా సాయికుమార్ గౌడ్ ధీమా



ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ గెలుపొందుతారని బిజెపి ఓ బి సి మెచ్చ సోషల్ మీడియా స్టేట్ కన్వీనర్ సారా సాయికుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. అత్యధిక మెజార్టీతో దేశ ప్రధానిగా గెలుపొంది హ్యాట్రిక్ సృష్టించనున్నారని బిజెపి ఓబీసీ మెచ్యూర్ సోషల్ మీడియా స్టేట్ కన్వీనర్ సాయికుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. దేశానికి మోడీ సేవలు ఎంతో అవసరమని దానికి అనుగుణంగా దేశ ప్రజలందరూ బిజెపి పార్టీని ఆశీర్వదించి దీవించారని పేర్కొన్నారు.

## టిపిసిసి సోషల్ మీడియా ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకను టీపీసీసీ సోషల్ మీడియా ఆధ్వర్యంలో కోఆర్డినేటర్ జగన్ నాయక్ నేతృత్వంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రసేన రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు సర్వి నరసింహ గౌడ్ ,గ్రామ మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.,

## చిన్నారులను ఆశీర్వదించిన గాలి రవి కుమార్



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

గుర్రంపోడ్ మండల కేంద్రానికి చెందిన నల్ల శివకుమార్ - దీక్షిత కుమారుడు, కుమార్తె ల బారసాల మహోత్సవ వేడుక దర్వేశిపురం ఫంక్షన్ హాల్ నందు పాల్గొని చిన్నారులను గుర్రంపోడ్ జడ్పీటీసీ గాలి రవి కుమార్ ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో రావుల సైదులు గౌడ్,చాణక్య, పోలె శ్రీను, మంచికంటి రవి,నల్ల రమేష్,సైదామియ, రఘు తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా సేవాసదనమునందు అన్న వితరణ





ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

మధిర వాస్తవ్యులు నిడమానూరి శీతారామయ్య నాలుగో వర్ధంతి సందర్భంగా వారి భార్య సరోజినీ కూతురు అల్లుడుగారు మందడపు రజిని సత్య సాయి బాబు మనుమడు జీవన్ చౌదరి, మనవరాలు హర్షిని మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు అన్న వితరణ చేసినారు.

నిడమానూరి శీతారామయ్య మీ పవిత్ర ఆత్మకు విశ్రాంతి కలగాలని మానసిక దివ్యాంగ పిల్లల తరపున దేవుని ప్రార్థిస్తున్నాము.నిడమానూరు సరోజినీ శీతారామయ్య ని జ్ఞాపకం చేసుకుంటూ మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు. మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము, మధిర. 8328226423.

## 15.00.000 లక్షల విలువ గల.5

# క్వింటాళ్ల నకిలీ విత్తనాలు పట్టివేత





### నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే పిడి యాక్ట్. నమోదు చేస్తాం రామగుండం కమిషనర్ ఎం శ్రీనివాసులు ఐపీఎస్

ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల జిల్లా శనివారం. రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ నేన్నల.మండలం బొప్పారం గ్రామం లో ని కర్నకొండ చంద్రశేఖర్ తన ఇంటి ఆవరణలో నిషేధిత (బిటి-3) నకిలీ పత్తి విత్తనాలు అక్రమ నిల్వ చేసి అమాయక రైతులకు మాయమాటలు చెప్పి అమ్ముతున్నడనే సమాచారం మేరకు సిపి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సంజయ్, ఎస్సై లచ్చన్న, సిబ్బంది లతో కలిసి ఇంటిని తనిఖీ చేయగా సుమారు 15,00,000/- విలువైన 05 క్వింటాళ్ల ప్రభుత్వ నిషేధిత (బిటి-3) నకిలీ విత్తనాలు పట్టుకున్నారు నిందితున్ని.విచారించగ ఇట్టి విత్తనాలు రజాక్, బైంసా, జానీ, మందమర్రి. అనేవారి వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసిననని అట్టి పత్తి విత్తనాలు సొల్లు పెద్దయ్య సురేష్ అక్రమంగా రవాణా చేసి నాకు అందచేసినాడు రైతులకు ఎక్కువ ధరకు అమ్ముట కొరకై నిల్వ ఉంచనని తెలిపాడు. 5 క్వింటాళ్ల లలో సూరం దిలీప్ కల్లూరి వెంకటేశం.కు కూడా సంబంధం ఉన్నది. నిందితులపై యు సెక్షన్.420 34 ఐపీఎస్ సెక్షన్19 సీడ్స్ ఆక్టివ్ ప్రకారం%శీట% 15(1) ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

**పట్టుబడిన నిందితుల.నిందితుల వివరాలు**

కర్నకొండ చంద్ర శేఖర్ వయస్సు : 32 బొప్పారం గ్రామం

సూరం దిలీప్,వయస్సు:35, కాసిపేట గ్రామం, తదుపరి విచారణ నిమిత్తం నిందితులు నకిలీ పత్తి విత్తనాలను స్వాదీన పర్చుకొని, నిందితున్ని నేన్నాల్ పోలీస్ తరలించారు

రైతులను నమ్మించి మోసం నకిలీ విత్తనాలను విక్రయిస్తే సహించేది లేదని, ఎవరైన నకిలీ విత్తనాలను, విక్రయించిన, సరఫరా చేసిన వారిపై పీడీ యాక్ట్ అమలు చేయడం జరుగుతుందని. ఎవరైన నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందింటే తక్షణమే సమచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాసులు తెలిపారు.

### తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు

# అన్ని ఏర్పాట్లు పూర్తి :: ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రజా గొంతుక న్యూస్/ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 1 : రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

జూన్ 2 తేదీ కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని శనివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 2 వ తేదీ ఉదయం అన్ని ప్రభుత్వ కార్యా లయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. పండుగ వాతావరణం లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని ,గ్రామపంచా యతీలలో ప్రత్యేక అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్క రించాలని సూచించారు.రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు-2024 సందర్భంగా జరుగనున్న కార్యక్రమాల వివరాలు :ఉదయం 8.50 గంటలకు కలెక్టర్ కార్యాలయానికి జిల్లా ఎస్పి చేరుకుంటారు.ఉదయం 8.55 నిమిషాలకు కార్యాలయానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేరుకుంటారు.ఉదయం 09.00 గంటలకు జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేస్తారు.ఉదయం 9:05 నిమిషాలకు జిల్లా కలెక్టర్ గౌరవ వందనం స్వీకరిస్తారు.ఉదయం 9.10 నిమిషాలకు జిల్లా కలెక్టర్ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం గురించి ప్రసంగిస్తారు.ఉదయం 9.15 నిమిషాలకు కార్యక్రమం ముగుస్తుంది.



ఈ వేడుకలకు అధికారులు , ప్రజలు, విద్యార్థులు, మీడియా ప్రతినిధులు హాజరుకావాలని తెలిపారు.

# మహాదేవపురంలో లలిత హాస్పిటల్ నూతన బ్రాంచ్ ప్రారంభం






ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం ప్రాంతం మహాదేవపురంలో శనివారం ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా చేతుల మీదుగా లలిత మల్టీ ఫెసిలిటింగ్ హాస్పిటల్ ప్రారంబించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని లలిత ఆస్పత్రి వర్గాలకు సూచించారు.

ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలను హన్మంత్ రెడ్డి, జంట సర్కిళ్ల కార్పొరేటర్లు రావుల శేషగిరి,కొలుకుల జగన్,మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి,జంట నగరాల వై.ఎఫ్.సి.ఏ. అధ్యక్షులు దంపబోయిన శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇంచార్జి భీమ్ భరత్,ఆస్పత్రి చైర్మన్ గుర్రాల జగదీశ్వర్ రెడ్డి, డైరెక్టర్ల బృందం తో జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించిన అనంతరం అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యం అందించాలానే లక్ష్యంతో లలిత హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అత్యాధునిక పరికరాలతో అనుభవజ్ఞులైన వైద్య నిపుణులతో ఇంత పెద్ద ఆసుపత్రి ప్రారంభించడం ఎంతో సంతోషకరం అన్నారు...పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తక్కువ ఫీజులతో నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు.

అనంతరం లలిత ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎటువంటి లాభాపేక్షను లేకుండా పేద ప్రజలకు రోగులకు సకాలంలో మెరుగైన వైద్యాన్ని అందించాలానే లక్ష్యంతోనే ఈ ప్రాంతంలో లలిత మల్టీ ఫెసిలిటీ హాస్పిటల్ ను ప్రారంభించామని తెలిపారు. తమకు స్థానిక నాయకులు ప్రజలంతా సహకరించాలని కోరారు.

హాస్పిటల్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆసుపత్రి యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,ఎర్ర శ్రీనివాస్, కస్తూరి బాలరాజ్,విజయ్ రామిరెడ్డి, అడ్వకెట్ యస్.కమలాకర్, తెలంగాణ సాయి, దరువు అంజన్న, సిద్దనోళ్ల సంజీవరెడ్డి, లలిత హాస్పిటల్ సీఈఓ. హరీష్ రెడ్డి, ఎండీ వై.యాదగిరి రెడ్డి, కో ఆర్డినేటర్ పట్నాల జానకిరామయ్య కుటుంబం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ముంపు ప్రాంతాల పై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

# -ములుగు జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ.

ప్రజా గొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 1:జిల్లాలోని ముంపు ప్రాంతాలను పై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు.

శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో విపత్తు నిర్వహణపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లాలోని చెరువులు , కుంటలు, ప్రాజెక్టులు, వాటి ప్రస్తుత నీటి నిలువ, పూర్తి నీటి నిల్వ సామర్థ్యం, కరకట్టల పరిస్థితి ఏవిధంగా ఉంది అనే ప్రాథమిక సర్వే నిర్వహించి పూర్తి వివరాలు అందించాలని నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశం లో జిల్లా నీటిపారుదల శాఖ అధికారి అప్పలనాయుడు , ములుగు ఈ ఈ నారాయణ , అకుల వారి ఘనపురం డి ఈ యశ్వంత్ , భద్రాచలం డి ఈ గోపాల కృష్ణ , ఏ ఈ లు , జె ఏ లు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ ఆదర్శ పాఠశాల పనులు సకాలంలో పూర్తి చేయాలి

# - ములుగు జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ

ప్రజాగొంతుక న్యూస్/ ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 1:తెలంగాణ ప్రభుత్వం పాఠశాలల్లో ప్రతిష్టా త్మకంగా చేపట్టిన, అమ్మ ఆదర్శ పాఠశాల పనులు సకాలంలో పూర్తి చేయాలని, ములుగు జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అన్నారు.

శనివారం అదనపు కలెక్టర్ పి శ్రీజ వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జవహర్ నగర్ గ్రామం లోని కస్తూర్బా గాంధీ పాఠశాల మరియు ఆదర్శ పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేసి, పనుల పురోగతిని, నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నాణ్య తలో రాజీ పడకూడదని, విద్యార్థులకు ఉపయోగపడే అత్యవసర పనులను త్రాగు నీరు, మూత్రశాలల మరమ్మ తులు, ఎలక్ట్రిఫికేషన్ లాంటి కనీస అవసరాలను అమ్మ ఆదర్శ పాఠశాల పనులలో ఎంపిక చేసి పూర్తి చేయడం జరుగుచున్నదని తెలిపారు.

కేజీబీవీ వెంకటాపూర్ పాఠశాలలో విద్యార్థుల అవసరాల కోసం మౌలిక సదుపాయాలు కోసం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా పనులు పూర్తి చేసుకోవాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పాఠశాల పున ప్రారంభం కంటే ముందే పూర్తి చేసుకోవాలని కేజీబీవీ ప్రత్యేక అధికారిని ఆదేశించారు.

జరుగుతున్న పనులను ప్రతిరోజు పర్యవేక్షణ చేస్తూ నాణ్యతతో కూడిన పనులను సకాలంలో పూర్తి చేయవల సిందిగా ఏ ఈ లను, మండల విద్యాశాఖ అధికారులను



ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ అర్షం రాజు, ములుగు, వెంకటా పూర్ మండలాల, తాత్కాలిక ఇన్చార్జి మండల విద్యాశాఖ అధికారి సూర్యనారాయణ, ఏఈ తదితరులు పాల్గొన్నారు.

# దాసాంజనేయుడికి ప్రత్యేక పూజలు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ దాసాంజనేయ స్వామి వారికి హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆరుట్ల రాజగోపాలచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయం 5:30 గంటలకు సుప్రభాత సేవ, 6 గంటలకు విశేష పంచామృతాభిషేకము, 8:30 గంటలకు 108 తాంబూలాలతో స్వామివారికి అష్టోత్తర శతనామార్చన, రజిత పుష్పార్చన, సహస్రనామార్చన నిర్వహించారు. అదేవిధంగా సింధూరం లేకుండా స్వామివారికి తమలపాకు పూజ నిర్వహించారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు స్థానిక కళాకారుడు పిలక నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 11 సార్లు హనుమాన్ చాలీసా పారాయణాన్ని భక్తులు ఆలపించారు, దీంతో ఆలయ ప్రాంగణమంతా జైశ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో మార్మోగింది. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు సీరపు వీర రాఘవరెడ్డి, గుడ్ల శ్రీనివాస్ రెడ్డి, గుడ్ల సుధాకర్ రెడ్డి, దల్లి హరిబాబు, కాగితాల సత్యనారాయణ రెడ్డి, తాతారావు, మద్ది అంజిరెడ్డి, స్వామి, వాక్చర్ల బుజ్జి, పంపన శివరావు, పంపన పవన్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## నాయి బ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని మంత్రుల కు వినతి

-రాష్ట్ర



అధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న ఆధ్వర్యంలో సురేఖ,పొన్నం కు వినతి

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం

తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను హైదరాబాద్ లో వారి స్వగృహం నందు తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం అధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న ఆధ్వర్యంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల వెంకటస్వామి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ శ్రీనివాసరావు వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త పెల్లి శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొలిపాక సతీష్ సంయుక్త కార్యదర్శి ఏలూరు రవి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిరణ్ తదితరులు పాల్గొని మంత్రి కి తెలంగాణ రాష్ట్రంలో నాయి బ్రాహ్మణులు ఏదుర్కోంటున్న వివిధ సమస్యల మీద మరియు ఫెడరేషన్ ని కార్పొరేషన్ గా ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ సేవా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు.అనంతరం మంత్రి పోన్నం ప్రభాకర్ ని కలిసి తమ సమస్యలను విన్నవించారు.



## నాగవరం లో ఘనంగా జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా చౌటుప్పల్ మండలం డి.నాగవరం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆద్వర్యంలో శనివారం సాయంత్రం బాణా సంచా కాల్చి కెక్ కట్ చేసి నాయకుల, కార్యకర్తల, అభిమానుల సమక్షములో పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కాంగ్రేస్ శ్రేణులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఆద్యక్షులు జక్కసుధాకర్ రెడ్డి, ఆదిమహా విష్ణువు దేవాలయ చైర్మన్ వరకాంతం.జంగారెడ్డి,బొమ్మ మైసయ్య,సురుగుశ్రీనివాస్,వరకాంతం రంగారెడ్డి,దాచేపల్లి మనోహర్,జక్క యాదిరెడ్డి,బొమ్మ లింగస్వామి,వడ్డేపల్లి బుచ్చయ్య,ఊదరిరమేశ్,అత్తపురం వెంకట్ రెడ్డి,కుంటిపాపయ్య,బొమ్మ సాలయ్య,జమల్ల రాములు,సురుగు మల్లేశ్,బొమ్మ బిక్షం,కుంటి యాదయ్య,బొమ్మ తిరుమలేశ్, కుంటి గణేష్,బొమ్మయాదయ్య,బొమ్మ రాములు,చీమర్ల ఐలయ్య,బొమ్మ మహేశ్ ,జహంగీర్ బొమ్మసుమన్ చీమకండ్లసాయి మెరుగు సాయి, తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగఫలం తెలంగాణ రాష్ట్రం




- జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్

ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ వద్ద తెలంగాణా అమరవీరులకు కొవ్వత్తులు వెలిగించి ఘనంగా నివాళులు అర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,ఎంతో మంది విద్యార్థుల,అమరుల త్యాగాల ఫలితమే ఈ రాష్ట్రం అని వారి త్యాగాలు మరువలేనివి , రేపు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వారిని స్మరిస్తూ అమరవీరుల ఆత్మబలిదానాలు, ఉద్యమకారుల అనితర త్యాగాల వల్ల రాష్ట్రం వచ్చిందన్నారు ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఉద్యమకారునికి న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు

కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో

రాష్ట్ర రావడం కోసం అమరులైన వారికి కొవ్వొత్తులతో ఘనంగా నివాళు లు అర్పించడం జరిగింది అని అన్నారు

ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు జనగాం రవి , జంగం కొమరయ్య , మోహన్ రెడ్డి , బండారి చంద్రయ్య , అమల శంకర్ , కిరణ్ , కొమురయ్య , ఆసరి వెంకటేశం , బండారి సదయ్య , తుంగని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మండుటెండలకు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుడు మృతి



సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు రక్షణ ఏది?

కాంట్రాక్టు కార్మికుడు విధుల్లో మృతిచెందితే పరమర్శించిన నాధుడే లేడు

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి ) జూన్1 / భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామ పంచాయతీ తిలక్ నగర్ గ్రామ నివాసి మాజీ వార్డు నెంబర్ శివకుమార్ తండ్రి అంతడుపుల శంకర్ గురువారం సింగరేణి కాలరీస్ విధుల్లో భాగంగా బఫెర్స్ ని తయారు చేయడం కు వెళుతుండగా మార్గ మధ్యలోఎండ దెబ్బకు సొమ్మసిల్లి పడిపోవడం జరిగింది. వెంటనే సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రికి తరలించడం జరిగింది. పరిస్థితి విషమించడంతో ఖమ్మం కిమ్స్ ఆసుపత్రికి శుక్రవారం తరలించిన కుటుంబ సభ్యులు. శనివారం ఉదయం అనుకోని రీతిగా ఖమ్మం ఆస్పత్రిలో మృతి చెందిన అంతడుపుల శంకర్. మృతదేహాన్ని తిలక్ నగర్ వారి నివాసానికి తీసుకురావడం జరిగింది. ఆదివారం వారి అంతక్రియలు ఫైవ్ ఇంక్లైన్ మాయాబజార్ లో నిర్వహించడం జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలియజేశారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున బయట ఎవరూ తిరగవద్దని ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని పలువురు సూచించడం జరిగింది. ఎండ తీవ్రతతో సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు కార్మికులకు రక్షణ కరువైంది . రక్షణ చర్యలు చేపడితే ఇటువంటి సంఘటనలు జరగాక పోవచ్చని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా అప్పటికి కాంట్రాక్టర్ స్పందించి కుటుంబానికి తగిన న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

## నాగవరం లో ఘనంగా జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా చౌటుప్పల్ మండలం డి.నాగవరం కాంగ్రేస్ పార్టీ గ్రామ శాఖ ఆద్వర్యంలో శనివారం సాయంత్రం బాణా సంచా కాల్చి కెక్ కట్ చేసి నాయకుల, కార్యకర్తల, అభిమానుల సమక్షములో పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కాంగ్రేస్ శ్రేణులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఆద్యక్షులు జక్కసుధాకర్ రెడ్డి, ఆదిమహా విష్ణువు దేవాలయ చైర్మన్ వరకాంతం.జంగారెడ్డి,బొమ్మ మైసయ్య,సురుగుశ్రీనివాస్,వరకాంతం రంగారెడ్డి,దాచేపల్లి మనోహర్,జక్క యాదిరెడ్డి,బొమ్మ లింగస్వామి,వడ్డేపల్లి బుచ్చయ్య,ఊదరిరమేశ్,అత్తపురం వెంకట్ రెడ్డి,కుంటిపాపయ్య,బొమ్మ సాలయ్య,జమల్ల రాములు,సురుగు మల్లేశ్,బొమ్మ బిక్షం,కుంటి యాదయ్య,బొమ్మ తిరుమలేశ్, కుంటి గణేష్,బొమ్మయాదయ్య,బొమ్మ రాములు,చీమర్ల ఐలయ్య,బొమ్మ మహేశ్ ,జహంగీర్ బొమ్మసుమన్ చీమకండ్లసాయి మెరుగు సాయి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సీఎండీ బలరామ్ కు ఐఐఈ పెర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు

## సింగరేణి సంస్థ కూడా అత్యుత్తమ పనితీరు అవార్డు బహూ కరణ
## ముస్సోరిలో జాతీయ స్థాయి సీఈవోల సమావేశంలో ప్రదానం

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) జూన్ 1/

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సింగరేణి కాలరీస్ సంస్థ చైర్మన్ మరియు ఎండి ఎన్.బలరామ్ కు జాతీయస్థాయి ట్రిపుల్ ఐఇ (ఇండియన్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్) సంస్థ వారు ప్రతిష్టాత్మక పెర్ఫార్మెన్స్ ఎక్సెన్స్ అవార్డు 2024 ను ప్రకటించారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ముస్సోరీలో శుక్రవారం రాత్రి జరిగిన 24వ జాతీయ స్థాయి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ తరఫున డైరెక్టర్ (ఆపరేషన్స్, పర్సనల్ ఎన్.వి.కె.శ్రీనివాస్ ఈ అవార్డును స్వీకరించారు.

ఎన్.బలరామ్ సింగరేణి సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఉత్పత్తి, ఉత్పాదకతల పెంపునకు నిత్యం సమీక్షలు నిర్వహించారు. గనుల వారీగా లక్ష్యాల సాధనకు దిశా నిర్దేశం చేశారు.

ఆయన చూపిన చొరవతో 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ తన చరిత్రలోనే అత్యధికంగా 700 లక్షల టన్నుల బొగ్గుఉత్పత్తిని, బొగ్గు రవాణాను సాధించి సరికొత్త రికార్డు నెలకొల్పింది. అంతేకాదు 35,700 కోట్ల రూపాయల టర్నోవర్ సాధించడం జరిగింది. గత ఆర్థిక సంవత్సరంలో సాధించిన ఉత్పత్తి కన్నా అధికంగా సాధిస్తూ సరికొత్త రికార్డులు సృష్టించడంతో జాతీయ స్థాయిలో సింగరేణి మంచి పేరు వచ్చింది. ఈ నేపథ్యంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ వారు ఆయనకు వ్యక్తిగతంగా "పెర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు -2024ను" బహుకరించడం జరిగింది.



అలాగే కంపెనీల విభాగంలో అద్భుతమైన పనితీరును కనపరిచిన కంపెనీగా సింగరేణికి పెర్ఫార్మెన్స్ ఎక్సలెంట్ అవార్డును నిర్వాహకులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ నుండి జనరల్ మేనేజర్ (ఎం ఎస్) టి. సురేష్ బాబు అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ఎన్ భాస్కర, డీజీఎం(ఐఈ) సిహెచ్ సీతారాంబాబు, ట్రిపుల్ ఐ ఈ గౌరవ కార్యదర్శి ఏవీవీ ప్రసాద్ రాజు పాల్గొన్నారు.సింగరేణి సంస్థ లోని ఉద్యోగులు, అధికారుల సమష్టి కృషి వల్లనే లక్ష్యాలు సాధించగలిగామని, సింగరేణికి లభించిన అవార్డులు సింగరేణి సంస్థ ఉద్యోగులకు చెందుతాయని, ఈ స్ఫూర్తితో మరింతగా పనిచేస్తూ ఉన్నత లక్ష్యాలు సాధించాలని సి అండ్ ఎండీ ఎన్.బలరామ్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

## తెలంగాణా ఆవిర్భావ ఉత్సవాలకు తరలిరాండి::
## తెలంగాణ జెఎసి చైర్మన్ చాప బాబు ధొర

ప్రజాగొంతుక న్యూస్/ ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.



ములుగు జూన్ 1: హైదరాబాద్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన డానికి ములుగు జిల్లా నుండి తెలంగాణ ఉద్యమ కారులంతా హైదరాబాద్ కు తరలి రావాలని ,తెలంగాణ జేఏసీ ములుగు జిల్లా చైర్మన్ చాప బాబు ధొర ఉద్యమ కారులకు పిలుపునిచ్చారు.

శనివారం ములుగు జిల్లా కేంద్రంలో చాప బాబు ధొర మాట్లాడుతూ తెలంగాణ లోని సబ్బండ వర్గాల ప్రజలు ఐక్యమై పోరాటం చేసి సాధించిన స్వరాష్ట్ర ఆకాంక్ష నెరవేరిన సమయంలో, నూతన ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత ధశాబ్ది ఉత్సవాలు, ఆవిర్భావ దినోత్సవం వేడుకలను హైదరాబాద్ లోని ఫెరేడ్ మైథానంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని, ఉధ్యమ కారులు అందరూ తరలిరావాలని చాప బాబు ధొర అన్నారు.

## తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు



### హాజరైన షాద్ నగర్ బీఆర్ఎస్ నేత "ఎన్. నవీన్ కుమార్ రెడ్డి"

షాద్ నగర్ ప్రజా గొంతుక ప్రతినిధి

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. హైదరాబాద్ గన్‌పార్క్ వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ క్యాండిల్ ర్యాలీని ప్రారంభించారు. గన్‌పార్క్‌లోని తెలంగాణ అమరవీరుల స్థూపం నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం ఎదురుగా ఉన్న అమరజ్యోతి వరకు క్యాండిల్ ర్యాలీ కొనసాగుతుంది. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ బీఆర్ఎస్ నేత మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్. నవీన్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ తదితర బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున హాజరై అమరవీరులకు నివాళులర్పించారు.

## ప్రజలకు నామ తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు


**పార్టీ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**
**చరిత్ర ఉన్నాళ్లు కేసీఆర్ ప్రజల గుండెల్లో పదిలం**
**తెచ్చుకున్న తెలంగాణాను కాపాడుకోవాలి**
**కేసీఆర్ కు అండగా నిలవాలి**
**బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పిలుపు**

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం



తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు బీఆర్ ఎస్ పార్టీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఇక్కడ పత్రికా ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఘనంగా జరుగుతున్న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల్లో అంతా పాల్గొని భాగస్వాములు కావాలన్నారు. కేసీఆర్ నాయకత్వంలో పెద్ద ఎత్తున ఉద్యమించి, సాధించుకున్న తెలంగాణాను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని అన్నారు. కేసీఆర్ ప్రాణాలు ఫణంగా పెట్టి, తెలంగాణాను సాదించుకున్నామని, గత పదేండ్లలో ఎంతో ప్రగతి సాదించుకున్నామని ప్రజల జీవితాల్లో కూడా సమూల మార్పులు తీసుకురావడమే కాకుండా ప్రతి తెలంగాణా బిడ్డ సగర్వ%శీ%గా చెప్పుకునేలా రాష్ట్రాన్ని దేశానికే దిక్చూచిగా చేసుకున్నామని చెప్పారు.దేశం గర్వించేలా కేసీఆర్ తెలంగాణా ను అన్ని విధాలా అభివృద్ధి చేశారని అన్నారు. కష్టపడి సాధించుకుని, అభివృద్ధి చేసుకున్న తెలంగాణాను విచ్ఛిన్న %శీ% కాకుండా జాగ్రత్త పడాలని, కేసీఆర్ కు అండగా నిలవాలని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.తెలంగాణా కల సాకారం చేసుకుని,బంగారు తెలంగాణా గా రుదిద్దిన కేసీఆర్ చరిత్ర ఉన్నన్ని రోజులు తెలంగాణ ప్రజల గుండెల్లో పదిలంగా ఉంటారని నామ స్పష్టం చేశారు.

## దుమ్ముగూడెం లో ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ పర్యటన



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

దుమ్ముగూడెం మండలం లో మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ శనివారం పర్యటించారు. అంజి పాక గ్రామం నందు నిర్వహించబడుతున్న అంజి పాక ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు తుది దశకు చేరుకోవడంతో ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ఫైనల్ కు చేరుకున్న అంజిపాక, కొత్తూరు ఇరుజట్లను అభినందించారు, ఇరుజట్ల క్రీడాకారులకు జెర్సీలను అందజేసి, టాస్ వేసి మ్యాచును ప్రారంభించారు, ఈ సందర్భంగా బలరాం నాయక్ మాట్లాడుతూ యువకులు క్రీడల్లో బాగా రాణించాలని తాను అన్ని విధాల సహకారంగా ఉంటానని మండల అభివృద్ధిలో ముందు ఉంటానని ఎంపీగా గెలిచిన తర్వాత మండలంలో రివ్యూ మీటింగ్లు కండక్ట్ చేసి మండల సమస్యలపై చర్చించి అన్ని సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. మండలంలో కరెంటు సమస్యల గురించి పలువురు ఆయన దృష్టికి తీసుకెళ్లగా కరెంటు సమస్యలపై దృష్టి సారించి పూర్తి నివేదిక ఇవ్వవలసిందిగా మండల అధ్యక్షుడు వీరమాచినేని వినీల్ ను ఆదేశించారు. అనంతరం దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లక్ష్మీనగరం నందు పార్టీ మండల నాయకులు బలరాం నాయక్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరమాచనేని వినీల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,శీరపు అప్పల రెడ్డి, నటరాజస్వామి, సందీప్ రెడ్డి, తాండ్ర నరసింహారావు,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎడారి ప్రదీప్, అంజిపాక ప్రీమియర్ లీగ్ కమిటీ సభ్యులు ఉబ్బ వేణు,మాజీ సర్పంచ్ నాగేంద్ర, ఉబ్బ చంటి,ఉబ్బ సంపత్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రాణాంతక ప్రమాదాల నివారణ పై ప్రత్యేక భద్రత అవగాహన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి ) జూన్ 1/



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని లో జూన్ మాసం మరియు భవిష్యత్తులో ప్రాణాంతక ప్రమాదాల నివారణ కోరకు ప్రత్యేక భద్రతా అవగాహన సమావేశంను 2024 జూన్ 1 శనివారం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో గత కొన్ని సంవత్సరాలుగా జూన్ నెలలో జరుగుతున్న ప్రమాదాలను వివరిస్తూ 2024 సంవత్సరంలోని జూన్ నెలని ప్రమాద రహితంగా ఎలాంటి ప్రాణాంతక ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్మికుడికి ఉంది అని తెలియజేశారు.

ప్రతి ఒక కార్మికుడు నా భద్రత నా బాధ్యత, (ఎటువంటి యాక్సిడెంట్ జరగకుండా పనిచేయడం నా కర్తవ్యం) అనే నినాదంతో ఎలాంటి చిన్న ప్రమాదానికి చోటు ఇవ్వకూడదని తెలియజేశారు.సింగరేణి సంస్థలో జరిగిన వివిధ రకాల ప్రాణాంతక ప్రమాదాలను వివరిస్తూ చిన్నచిన్న ఆజాగ్రత్తల వల్లే ప్రమాదాలు జరిగాయని ప్రతి ఒక్క ఉద్యోగి పని స్థలాలలో అప్రమత్తంగా ఉంటూ వారికి కేటాయించిన పనిని ఎటువంటి యాక్సిడెంట్ జరగకుండా చేయాలని తెలియజేశారు.గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణి సంస్థలో కార్మికులు గని ప్రమాదాల కంటే ఇతరాత్రా ప్రమాదాలు అయినటువంటి రోడ్ యాక్సిడెంట్స్, ఆరోగ్య సమస్యల వల్లే ఎక్కువ మంది చనిపోయారని ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయకుండా ప్రతిరోజు వ్యాయామము తప్పక చేస్తూ ఉండాలని అలాగే ఉద్యోగులు విధులకు హాజరయ్యేటప్పుడు మస్టర్ సమయం కంటే ముందుగా బయలుదేరాలని, ఇంటి వద్ద నుంచి ప్రారంభమైనప్పటి నుండి భద్రత అవసరమని మోటార్ వాహనాలపై వచ్చినప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కార్ నందు వస్తున్నప్పుడు తప్పక సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. విధిగా హెల్మెట్ ని ధరించి ప్రయాణించాలని కార్మికులకు సూచించారు.ప్రతి ఒక్క కార్మికుడు ఇంటి నుండి ఏ విధంగా అయితే క్షేమంగా విధులకు హాజరవుతున్నారో అదేవిధంగా ఇంటికి వెళ్లాలని తెలియజేస్తూ ఉత్పత్తితోపాటు రక్షణ కూడా ప్రతి ఉద్యోగికి అవసరమని, గుర్తుంచుకోవాలని ప్రమాదాన్ని గుర్తించి దాని నివారణకి తగు జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు జిఎం సేఫ్టీ కొత్తగూడెం రీజన్ కే.జి. తివారీ, కొత్తగూడెం ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వరరావు, గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, రక్షణ అధికారి ఈ.ఈశ్వరయ్య, ఫిట్ ఇంజనీర్ సిహెచ్. శ్రీనివాస్ మరియు సెక్షన్ ఇంచార్జ్, షిఫ్ట్ ఇంచార్జ్, ఇంజినీర్స్, వర్క్‌మెన్ ఇన్స్పెక్టర్లు, గెయిన్ వెల్ స్టాఫ్,మైనింగ్ సిబ్బంది, మరియు ఇతర టెక్నికల్ స్టాఫ్స్ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## సాకారమైన తెలంగాణ కల



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- తెలంగాణకు
జరుగుతున్న అన్యాయాన్ని నిరసించి
జై తెలంగాణ అని నినదించి
మా నీళ్ళు నిధులు కొలువులు
మాగ్గావాలని
అందుకు మా పాలన మాకు
కావాలని
కోట్లాది గొంతులు గర్జించినయి
పాలకులను ఎదురించినయి
నిలువెల్లా గాయాలపాలైన తెలంగాణ
తన అస్థిత్వాన్ని కాపాడు కోవడానికి
ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని
వేదికగా చేసుకొని
విద్యార్థులందరు సదువుకు
సెలవులిచ్చి
బడిబాటనొదిలేసి పోరుబాటను
పట్టి%శీ%ది
ఆందోళనలకు ఊపిరి పోసింది
యువకులు ఉద్యోగులు సబ్బండ
వర్గాలు
తెలంగాణ వనరుల దోచుకుంటున్న
వైనాన్ని
పాలకులు చూపిస్తున్న పక్షపాతాన్ని
అడుగడుగున నిరసించారు
ఆందోళనబాట పట్టారు
ఆంధ్ర పాలకులు ఎన్ని
అడ్డ%శీ%కులు సృష్టించినా
బందూకులు ఎక్కుపెట్టినా
అక్రమ కేసులు బనాయించినా
అదరలేదు బెదరలేదు తెలంగాణ
జనతా
ఉద్యమంలో దూకి గాండ్రించారు
చిరుతల్లా
దాశరథి కాళోజీల ప్రేరణతో
జయశంకర్ మాటలతో
కవులంతా కలాలకు పదును పెట్టారు
కాళ్ళకు గజ్జెలుకట్టి భుజాన గొంగడేసి
జనపదాలను పండించారు
జానపద పాటలకు ప్రాణం పోసి
ధూమ్ ధామ్ నిర్వహించారు
ఉద్యమ గీతాలతో చైతన్యం నింపారు
ఉద్యమాన్ని ఉరకలెత్తించారు
ప్రభుత్వ కుట్రలని ఛేదించి
ఇనుప కంచెలు దాటుకుని
సర్కారు నిర్బంధాల నెదురించి
లాఠీ దెబ్బల నెదుర్కొని
రోకలిబండెత్తి రజాకార్ల తరిమిన
ఐలమ్మ
దొర భూస్వాములకెదురు తిరిగిన
కొమురం భీమ్
దేశముఖులను తరిమిన దొడ్డి
కొమురయ్య
ఎందరో తెలంగాణ వీరులను స్ఫూర్తిగ
తీసుకొని
సాగిపోయారు సాగర హారానికై
ప్రభంజనమై కదిలారు మిలియన్
మార్చ్ కై
ఛలో ఉస్మానియాలో చేరి
పిడికిల్లెత్తారు

తెలంగాణ రాదేమోనని
మా బ్రతుకులిక మారవేమో నని
నూనుగు మీసాల విద్యార్థులు
యువకులు
ఉరికొయ్యల ముద్దాడి
తనకు తానే అగ్నికి ఆహుతి
చేసుకొని
కదిలొచ్చే రైలుకెదురెల్లి
తుపాకీతో పేల్చుకొని
జై తెలంగాణ అని నినదిస్తూ
ఆత్మ బలిదానం చేసుకున్నారు
స్వరాష్ట్రం కోసం ఒరిగిపోయారు

తెలంగాణ అమరవీరుల సాక్షిగా
అరాచక పాలననిక అంతం
చేయాలని
సకల జనుల%శీ%దరు రాష్ట్రాన్ని
దిగ్బంధించారు
దేశమంతటినీ కదిలించారు
దెబ్బకు కేంద్రం మెడలు వంచింది
ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి జై
కొట్టింది

రచన : మండికారి బాలాజీ జె.ఎ.సి నాయకులు , నాగర్ కర్నూల్ జిల్లా

## గన్ పార్క్ నుండి కొవ్వొత్తుల ర్యాలిలో పాల్గొన్న జిల్లా జెడ్పీ చైర్పర్సన్




మనోహరాబాద్ 01జూన్(ప్రజా గొంతుక)

ప్రత్యేక రాష్ట్రం కోసం అసువులు బాసిన అమరవీరులకు నివాళి అర్పిస్తూ గన్ పార్క్ నుండి అమరజ్యోతి వరకు సాగిన కొవ్వుత్తుల ర్యాలీలో మెదక్ జిల్లా పరిషత్ చైర్పర్సన్ ర్యాకల హేమలత శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్నాయి.రెండవ రోజు హైదరాబాద్లోని తెలంగాణ భవన్లో,మూడవ రోజు అన్ని జిల్లాల్లోని పార్టీ కార్యాలయాల్లో సభలు జరపనున్నారు.ఉద్యమ ప్రస్థానం,పదేళ్ల ప్రగతిని కళ్లకు కట్టేలా వివిధ కార్యక్రమాలకు గులాబీ పార్టీ కార్యాచరణ రూపొందించింది.మొదటి రోజులో భాగంగా ప్రత్యేక రాష్ట్రం కోసం అసువులు బాసిన అమరవీరులకు నివాళి అర్పిస్తూ గన్ పార్క్ నుంచి అమరజ్యోతి వరకు సాగిన కొవ్వొత్తుల ర్యాలీలో వారు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధి వేగవంతం చేయాలి : జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / మంచిర్యాల నియోజకవర్గం



అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వం పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి, మరమ్మత్తు పనులు వేగవంతం చేసి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ బి. రాహుల్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ మండలం విలేజ్ నస్పూర్, తీగల్‌పహాడ్, సీతారాంపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలలో కొనసాగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, వచ్చే విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభం అయ్యేలోగా పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, మరమ్మత్తు పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, మూత్రశాలలు, విద్యుదీకరణ పనులతో పాటు తరగతి గదుల మరమ్మత్తులు, బాలికల కొరకు ప్రత్యేకంగా మూత్రశాలల పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అజ్ఞాన ముద్ర!

%తెలియకపోవటం తప్పుకాదు. అందరికీ అన్ని తెలియాలనీ లేదు. తెలుసుకోవాలన్న జిజ్ఞాస లేకపోవటం పెద్ద సమస్య. ఇక అసలు భయంకరమైన సమస్యేమిటంటే తనకు తెలిసిందే జ్ఞానమను కోవటం.ఇక సహించరాని దేమిటంటే కావాలని అజ్ఞానాన్ని జ్ఞానంగా చలామణి చేయించాలని చూడటం! పిల్లలు, చదువులేని వాళ్లు ఏదో మాట్లాడారంటే నవ్వి ఊరుకుంటాం. అలా వొదిలేయటానికి వీలులేని మనిషాయే. ఒకపెద్ద దేశానికి ప్రధానిగా ఉన్నవ్యక్తి, ఇంత అజ్ఞానంగా మాట్లాడటం చూస్తే పదవి స్థాయి దిగజారిపోతున్నది. ప్రపంచం ముందు పరువు పోతున్నది. మన మోడీగారి తీరు ఇందుకు నిదర్శనంగా నిలిచింది. ఈ మధ్య ఒక మీడియా ప్రతినిధులకు ఇంటర్వ్యూ ఇస్తూ- అటెన్ బరో నిర్మించిన 'గాంధీ' చిత్రం 1982లో విడుదలయ్యేంత వరకు ప్రపంచానికి మహాత్మా గాంధీ గురించి తెలియనే తెలియదని తన విశేష అజ్ఞానాన్ని వెల్లడించారు. ఇది ప్రపంచ ప్రజలకు, మేధావులకు రాజకీయ వర్గాలకు నవ్వు తెప్పిస్తున్నది. ఒకింత ఆగ్రహము కలిగిస్తున్నది.

ఇంకా ఆ అజ్ఞానం ఎలా విస్తరించిందో చూడండి. అంతగొప్ప వ్యక్తిని, మహాత్ముని ప్రపంచానికి పరిచయం చేయడంలో మనం విఫలమయ్యామని, దీనికి కారణాలేమిటనీ కూడా బాధపడ్డారు. ప్రపంచంలోని ఉద్యమకారులు మార్టిన్ లూథర్‌కింగ్ జూనియర్, దక్షిణాఫ్రికా నేత నెల్సన్ మండేలా మొదలైన వారు ప్రపం చానికి బాగా తెలుసు. కానీ గాంధీని గురించి ప్రపంచానికి సినిమా వచ్చేవరకు తెలవకపోవటం అనే వ్యాఖ్యానం, మహాత్ముని గొప్పతనాన్ని తగ్గించే ప్రయత్నమా? తగ్గినందుకు బాధనా? బహుశా పరోక్షంగా గాంధీ ఈ ప్రపంచానికి ఇచ్చిన ప్రేరణను తక్కువ చేయటం ఆయన అంతర్గత ఉద్దేశ్యంగా కనపడుతున్నది. ఈయనలాగా తనను తాను ప్రచారం చేసుకోవటం, ఫొటోషూట్ లతో ఎక్స్‌ఫోజ్ చేసుకోవటం గాంధీకి చేతకాని విషయం.అవసరంలేనిది కూడా.

అటెన్ బరో గాంధీ సినిమా తీసేదానికంటే ఇరవై ఏండ్ల ముందే గాంధీని గురించి పరిశోధన చేశారు. దర్శకులు నెహ్రూను సంప్రదించారు. ఆయన అనేక సూచనలు చేశారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నపుడే సినిమా నిర్మాణం జరిగింది. ఇక అసలు విషయమేమంటే, మార్టిన్ లూథర్ కింగ్ జూని యర్‌కు ప్రేరణ నిచ్చింది మన మహాత్ముడే. అందుకు గుర్తుగా మార్టిన్ గృహావరణలో గాంధీ నిలువెత్తు విగ్రహం మనకు దర్శనమిస్తుంది. నెల్సన్ మండేలాకూ స్ఫూర్తి మహాత్మాగాంధీనే. 27 సంవత్సరాలు జైలు జీవితం అనుభవించి విడుదలైన నెల్సన్ మండేలా మొదట చెప్పిన మాట, తనకు గాంధీ ప్రేరణ అని. అందుకే ఆయన్ను దక్షిణాఫ్రికా గాంధీ అని పిలుస్తారు. అంతేకాదు ఐన్‌స్టీన్ లాంటి గొప్ప శాస్త్రకారునికి కూడా గాంధీ ప్రేరకుడు. ప్రపంచానికి గాంధీ తెలవడానికి సినిమాలు ఏవీ అవసరం లేదు. ప్రపంచంలో అనేక మందిని, నాయకులను, దేశాలను ప్రభావితం చేసినవాడు గాంధీ. సీపీఐఎం) కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నట్లు మోడీ పుట్టకముందే మహాత్మాగాంధీ పేరు ఐదుసార్లు నోబుల్ శాంతి బహుమతికోసం పరిశీలింపబడింది. కానీ ఆనాడు దేశం బ్రిటీష్ వలస దేశం కావటం వలన దక్కలేదు. అది తీసుకోవటానికి ఆయన విముఖత కూడా చూపాడు.ఆయన తరతరాలుగా శాంతి, అహింసకు రాయబారిగా ప్రపంచ వ్యాప్తంగా కీర్తించబడ్డారు అన్న ఆయన వ్యాఖ్యలు అక్షర సత్యాలు.

ఇట్లాంటి ప్రపంచాన్ని ప్రభావితం చేసిన మహాత్ముని అవమానపరచడం, తక్కువచేసి మాట్లాడటం ప్రధానికి తగదని అనేకమంది నాయకులు మేధావులు తప్పుపడుతున్నారు. ఒక సినిమా దర్శకుడు లూయిస్ కుమార్ బర్మాన్ అయితే, జాతిపితను అవమానపరిచాడని గౌహతి పోలీస్‌స్టేషన్ లో కేసు పెట్టారు. అనేక మంది విద్యావేత్తలూ ఈ రకమైన వ్యాఖ్యలకు ఖండిస్తున్నారు. గాంధీని ప్రపం చానికి ఎరుకపరచడంలో విఫలమయ్యామని, ఈ విఫలత ఎవరిదని పరోక్షంగా కాంగ్రెసును తప్పు పడుతున్న మోడీ, తన హయాంలోనే భావితరాలు చదువుకునే పాఠ్యాంశాలనుండి గాంధీకి సంబంధించిన కొన్నిభాగాలు తొలగించిన విషయాన్ని ఎవరు ఈయనకు గుర్తుచేయాలి. ఇంతకన్నా ప్రహసనం మరోటుంటుందా? గాడ్సేను గురించిన మాత్రమే అవగాహన ఉన్నవారికి గాంధీని గురించి ఎలా తెలుస్తుందని అనుకోకతప్పదు. ఎన్నికల ఘట్టాలు ముగుస్తున్న కొద్దీ ప్రధాని ఇలాంటి హాస్యాస్పద, వివాదాస్పద వ్యాఖ్యలే చేస్తున్నారు. అంతకు ముందయితే, తాను అమ్మకు పుట్టాననుకున్నది వాస్తవం కాదని, భగవంతుడే నన్ను ఈ అవతారంలో పంపిం చాడని, నేను భగవంతుని స్వరూపంగా వచ్చాననీ ప్రకటించాడు. ఎన్నికలు పూర్తవ్వగానే కన్యాకుమారిలో వివేకానంద శిల స్మారకం వద్ద ధ్యానముద్రలోకి వెళ్లాడు.ప్రధానిగా దేశ పాలనను వదిలేసి ఇదేమి చిత్ర విచిత్ర ప్రవర్తనలు. ధ్యానం చేయదలుచుకుంటే పూర్తిగా సన్యాసిగా వెళ్లి పోవచ్చు.అప్పుడు ప్రధాని పదవిని వదిలేయాలి. అటు జ్ఞానమూలేదు, ఇటు ధ్యానమూ రాదు. ఉన్నదొకటే అజ్ఞాన ముద్ర!

# ఘనంగా కాంగ్రెస్ నాయకుడి వివాహ దినోత్సవ వేడుకలు







ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోదూరి మహాత్మ చారి లావణ్య దంపతుల 27వ వివాహ వార్షికోత్సవ వేడుకలు వారి స్వగృహంలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొని కేకులు కట్ చేపించి శాలువాలతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు ఇంకా ఎన్నెన్నో వివాహ దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని, ఆ దేవుని వేడుకుంటున్నట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకిషన్ గౌడ్, చెరుకురి శ్రీనివాస్, జిల్లా సందీప్, గుగ్రపు బాలరాజు, మోహన్ రెడ్డి హరికృష్ణ, మహేందర్ ,శ్రీకాంత్, దేవరకొండ రమేష్, యాదగిరి, జంగిటి సిద్ధులు, దిడిగా రమేష్, దాచేపల్లి రాజయ్య, బచ్చన్నపేట ప్రెస్ క్లబ్( రిజిస్ట్రేషన్ నెంబర్272/ 2023) అధ్యక్షుడు జంగిలి సాయిబాబా, చింతల మధు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదానం నిర్వహించిన స్వాములు



ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోనికొన్నే గ్రామంలో కోడూరుశివకుమార్ గౌడ్, ఎద్దు గూడెంలో నీలం మహేందర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

హనుమాన్ జయంతి పురస్కరించుకుని ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా స్వాములకు మరియు గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది కార్యక్రమంలో ఎద్దుగూడెం గ్రామంలో ఎద్దు హరీష్, శంకరయ్య లక్ష్మణ్ శ్రీనివాస్ భద్రయ్య శ్రీకాంత్ సుమన్ వంశీ బాలస్వామి శివ బాలరాజ్ బోడ్ల నాగరాజు సుధాకర్ భాస్కర్ మహేందర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## దమ్మైగూడ మున్సిపాలిటీలో అక్రమ కట్టడాలు



ప్రజా గొంతుక న్యూస్ జూన్ 01, దమ్మైగూడ

మేడ్చల్ జిల్లా, దమ్మైగూడ మున్సిపాలిటీ సాయి ప్రియ కాలనీలో అనుమతి లేకుండా పై అంతస్తు నిర్మిస్తున్న స్థానిక మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక మున్సిపల్ అధికారులు ఇటువంటి అక్రమ నిర్మాణం చేపడుతున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు.

# దశాబ్ది ఉత్సవాల లో బచ్చన్నపేట బిఆర్ఎస్ నాయకులు





ప్రజాగొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. హైదరాబాద్ గన్‌పార్క్ వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ క్యాండిల్ ర్యాలీని ప్రారంభించారు. గన్‌పార్క్‌లోని తెలంగాణ అమరవీరుల స్థూపం నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం ఎదురుగా ఉన్న అమరజ్యోతి వరకు క్యాండిల్ ర్యాలీ కొనసాగుతుంది. ఈ కార్యక్రమానికి బచ్చన్నపేట టిఆర్ఎస్ పార్టీ నాయకులు సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, రైతు బంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు ,చల్లా ఇండస్ట్రీస్ అధినేత చల్లా శ్రీనివాసరెడ్డి, కొండి వెంకటరెడ్డి, ఈదులకంటి ప్రతాపరెడ్డి, లు బీఆర్ఎస్ నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ తదితర బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున హాజరై అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాంతక ప్రమాదాల నివారణ పై ప్రత్యేక భద్రత అవగాహన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి ) జూన్ 1/

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని లో జూన్ మాసం మరియు భవిష్యత్తులో ప్రాణాంతక ప్రమాదాల నివారణ కోరకు ప్రత్యేక భద్రతా అవగాహన సమావేశంను 2024 జూన్ 1 శనివారం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో గత కొన్ని సంవత్సరాలుగా జూన్ నెలలో జరుగుతున్న ప్రమాదాలను వివరిస్తూ 2024 సంవత్సరంలోని జూన్ నెలని ప్రమాద రహితంగా ఎలాంటి ప్రాణాంతక ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్మికుడికి ఉంది అని తెలియజేశారు.

ప్రతి ఒక కార్మికుడు నా భద్రత నా బాధ్యత, (ఎటువంటి యాక్సిడెంట్ జరగకుండా పనిచేయడం నా కర్తవ్యం) అనే నినాదంతో ఎలాంటి చిన్న ప్రమాదానికి చోటు ఇవ్వకూడదని తెలియజేశారు.

సింగరేణి సంస్థలో జరిగిన వివిధ రకాల ప్రాణాంతక ప్రమాదాలను వివరిస్తూ చిన్నచిన్న ఆజాగ్రత్తల వల్లే ప్రమాదాలు జరిగాయని ప్రతి ఒక్క ఉద్యోగి పని స్థలాలలో అప్రమత్తంగా ఉంటూ వారికి కేటాయించిన పనిని ఎటువంటి యాక్సిడెంట్ జరగకుండా చేయాలని తెలియజేశారు.

గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణి సంస్థలో కార్మికులు గని ప్రమాదాల కంటే ఇతరాత్రా ప్రమాదాలు అయినటువంటి రోడ్ యాక్సిడెంట్స్, ఆరోగ్య సమస్యల వల్లే ఎక్కువ మంది చనిపోయారని ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయకుండా ప్రతిరోజు వ్యాయామము తప్పక చేస్తూ ఉండాలని అలాగే ఉద్యోగులు విధులకు హాజరయ్యేటప్పుడు మస్టర్ సమయం కంటే ముందుగా బయలుదేరాలని, ఇంటి వద్ద నుంచి ప్రారంభమైనప్పటి నుండి భద్రత అవసరమని మోటార్ వాహనాలపై వచ్చినప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కార్ నందు వస్తున్నప్పుడు తప్పక సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. విధిగా హెల్మెట్ ని ధరించి ప్రయాణించాలని కార్మికులకు సూచించారు.

ప్రతి ఒక్క కార్మికుడు ఇంటి నుండి ఏ విధంగా అయితే క్షేమంగా విధులకు హాజరవుతున్నారో అదేవిధంగా ఇంటికి వెళ్లాలని తెలియజేస్తూ ఉత్పత్తితోపాటు రక్షణ కూడా ప్రతి ఉద్యోగికి అవసరమని, గుర్తుంచుకోవాలని ప్రమాదాన్ని గుర్తించి దాని నివారణకి తగు జాగ్రత్త వహించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు జిఎం సేఫ్టీ కొత్తగూడెం రీజన్ కే.జి. తివారీ, కొత్తగూడెం ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వరరావు, గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, రక్షణ అధికారి ఈ.ఈశ్వరయ్య, ఫిట్ ఇంజనీర్ సిహెచ్. శ్రీనివాస్ మరియు సెక్షన్ ఇంచార్జ్, షిఫ్ట్ ఇంచార్జ్, ఇంజినీర్స్, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు, గెయిన్ వెల్ స్టాప్,
మైనింగ్ సిబ్బంది, మరియు ఇతర టెక్నికల్ స్టాఫ్స్ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# అరుణాచల్, సిక్కిం అసెంబ్లీ ఫలితాలు

(మూడోపేజీ తరువాయి)

ఇప్పటికే పోటీ లేకుండా 10 స్థానాల్లో గెలుపొందింది. ఈసారి (2024) అరుణాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో 82.95 శాతం పోలింగ్ జరిగింది. 2019లో 82.17 శాతం పోలింగ్ జరిగింది. కాగా, సిక్కింలో ప్రధాన పోటీ అధికార సిక్కిం క్రాంతికారి మోర్చా (ఎస్‌కేఎం), సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎస్‌డీఎఫ్) మధ్య ఉంది. బీజేపీ, కాంగ్రెస్ మరో రెండు ప్రధాన పార్టీలుగా ఉన్నాయి.

సిక్కిం అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి (2024) 79.88 శాతం పోలింగ్ జరుగగా... 2019లో 81.43 శాతం పోలింగ్ నమోదైంది. 2019లో అరుణాచల్ ప్రదేశ్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 41 సీట్లు గెలుచుకుని, పెమా ఖండూ తిరిగి సీఎం అయ్యారు. కాంగ్రెస్ 4 సీట్లు, జేడీయూ 7, ఎన్‌పీపీ 5 సీట్లు గెలుచుకున్నాయి. సిక్కింలో 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్‌కేఎం 17 సీట్లతో మెజారిటీ సాధించగా, ప్రేమ్ సింగ్ తమాంగ్ ముఖ్యమంత్రి అయ్యారు. ఎస్‌డీఎఫ్ 15 సీట్లకు పరిమితమైంది.

# సల్మాన్‌ఖాన్ హత్యకు కుట్ర

(మూడోపేజీ తరువాయి)

కుట్ర చేసినట్లు పోలీసుల పరిశోధనలో వెలుగుచూసింది. ఇందుకోసం ఆ గ్యాంగ్ పాకిస్థాన్ నుంచి ఏకే 47 సహా ఆయుధాలు కొనుగోలు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. పాక్‌కు చెందిన ఆయుధాల సరఫరాదారుడి నుంచి ఏకే 47, ఎం 16, ఏకే 92, హై కాలిబర్ ఆయుధాలను ఆ గ్యాంగ్ తెప్పించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇటీవల బాంద్రాలోని సల్మాన్ ఖాన్ ఇంటి వద్ద కాల్పుల ఘటన తెలిసిందే. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన పోలీసులకు సంచలన విషయాలు తెలిసినట్లు సమాచారం. ఈ కాల్పుల ఘటన కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా ముందుందని బిష్ణోయ్ ముఠా నాయకుడు లారెన్స్ బిష్ణోయ్ హెచ్చరించడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.

కాల్పుల కేసును లోతుగా దర్యాప్తు చేశారు. ఈ క్రమంలో ఇద్దరు అనుమానితులను ప్రశ్నించగా సల్మాన్‌ను హత్య చేయడానికి బిష్ణోయ్ గ్యాంగ్ భారీ ప్రణాళిక రచించినట్లు బయటపడింది. ముంబైలోని బాంద్రాలో ఉన్న సల్మాన్ నివాసంతో పాటు పన్వేల్‌లోని ఆయన ఫాంహౌస్ వద్ద బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యులు నిఘా పెట్టారని పోలీసులు తెలిపారు. హీరో కదలికలను ఎప్పటికప్పుడు గమనించేందుకు ఏకంగా 25 మంది వరకు ఫాంహౌస్ సమీపంలో తిష్ట వేశారని చెప్పారు.

# దశాబ్దాల కల సాకారం సంతోషకరం

(మూడోపేజీ తరువాయి)

కొనసాగించానని గుర్తు చేశారు.బయ్యారం ఉక్కు గనులను నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి అల్లుడు బ్రదర్ అనిల్‌కు అప్పగించేందుకు ప్రయత్నించగా, దానిపై తాను పోరాటం చేయడంతో లీజ్ రద్దయిందన్నారు. తెలంగాణ సాధన కోసం పాదయాత్ర నిర్వహించి ఖమ్మం జిల్లాలో ఉద్యమ స్ఫూర్తిని తీసుకొచ్చినట్టు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ నాయకులపై నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టి జైళ్లలో నిర్బంధించినట్టు చెప్పారు. తెలంగాణ పొలిటికల్ జేఏసీలో సీపీఐ లేకున్నా రోడ్, రైలు రోకోలు, జాతీయ రహదారుల దిగ్బంధం, మిలియన్ మార్చ్, సాగరహారం, సకల జనుల సమ్మెలో తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారన్నారు. రాష్ట్ర కార్యాలయం మఖ్దూం భవన్‌పై పోలీసులు దాడులు చేసి కార్యకర్తలను, కార్యాలయ సిబ్బందిని, నాయకులపై దాడులు చేసి జైళ్లకు పంపారన్నారు. సీపీఐ అనుబంధ ప్రజా సంఘాలు రాష్ట్ర సాధన కోసం పార్టీ ఇచ్చిన పిలుపునకు అనుగుణంగా పని చేశాయన్నారు.

# నేడు 'దశాబ్ది' వేడుకలు

(మూడోపేజీ తరువాయి)

ఉంటాయి. స్టేజ్‌షో అనంతరం జాతీయ జెండాలతో భారీ ఫ్లాగ్ వాక్ నిర్వహిస్తారు. 13 నిమిషాల 30 సెకండ్ల నిడివి గల జయ జయహే తెలంగాణ ఫుల్‌వర్షన్ గీతాన్ని విడుదల చేస్తారు. తెలంగాణ కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణిని సన్మానిస్తారు. రాత్రి 8.50 నిమిషాలకు హుస్సేన్ సాగర్ మీదుగా ఆకాశంలో రంగులు విరజిమ్మేలా బాణసంచాతో వేడుకలను ముగిస్తారు.



**ట్రాఫిక్ మళ్లింపు...**

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని నగరంలో పలు చోట్ల పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. గన్‌పార్క్ వద్ద ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి 10 గంటల వరకు, పరేడ్‌గ్రౌండ్ పరిసరాల్లో ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు వాహనాల రాకపోకలపై ఆంక్షలు పెట్టారు. అలాగే అప్పర్ ట్యాంక్‌బండ్‌పై రాత్రి 12 గంటల వరకు వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించారు. నల్లగుట్ట జంక్షన్ నుంచి నెక్లెస్ రోటరీ వైపునకు వచ్చేవాహనాలను రాణిగంజ్ వైపునకు మళ్లిస్తారు. రాణిగంజ్ నుంచి నెక్లెస్ రోటరీ వైపునకు వచ్చే వాహనాలను మినిస్టర్ రోడ్ వైపునకు మళ్లిస్తారు. వీవీ స్టాచ్యూ వైపు నుంచి నెక్లెస్ రోటరీ వైపునకు వచ్చే వాహనాలను నల్లగుట్ట వైపునకు, పాత సైఫాబాద్ పోలీస్‌స్టేషన్ వైపు నుంచి వచ్చేవాహనాలను రవీంద్రభారతి వైపునకు మళ్లిస్తారు. ఇక్బాల్ మినార్ వైపునుంచి వచ్చే వాహనాలను తెలుగుతల్లి ఫ్లైఓవర్ మీదుగా స్టీల్‌బ్రిడ్జి వైపునకు పంపుతారు. లిబర్టీ, బషీర్‌బాగ్ వైపునుంచి వచ్చేవాహనాలను అంబేద్కర్ విగ్రహం నుంచి తెలుగుతల్లి ఫ్లైఓవర్ వైపునకు మళ్లిస్తారు. బండమైసమ్మ క్రాస్‌రోడ్ నుంచి వచ్చేవాహనాలను ఇందిరాపార్క్ వైపునకు పంపుతారు. కవాడిగూడ వైపునుంచి వచ్చేవాహనాలను బైబిల్ హౌస్, డీబీఆర్ మిల్స్ వైపునకు పంపుతారు. సైఫాబాద్ పాత పోలీస్‌స్టేషన్, రవీంద్రభారతి జంక్షన్ నుంచి వచ్చే వాహనాలను నాంపల్లి టీ జంక్షన్ వైపు అనుమతించరు. నాంపల్లి టీ జంక్షన్ వైపు నుంచి వచ్చే వాహనాలను ఏఆర్ పెట్రోల్ పంప్ మీదుగా బీజేఆర్ విగ్రహం వైపునకు పంపుతారు. రవీంద్రభారతి, ఏఆర్ పెట్రోల్ బంక్ జంక్షన్‌ల వద్ద భారీగా ట్రాఫిక్ ఉండే అవకాశముంది. బేగంపేట వైపు నుంచి సికింద్రాబాద్ వైపునకు వచ్చేవాహనాలను సీటీఓ, తివోలీ, వైఎంసీఏ, సంగీత్ క్రాస్‌రోడ్స్ వైపునకు పంపుతారు. బేగంపేట నుంచి కార్ఖానా వైపునకు వెళ్లే వాహనాలను పాట్నీ, వైఎంసీఏ వైపునకు మళ్లిస్తారు. ఆర్పీ రోడ్ వైపు నుంచి తిరుమలగిరి వైపు వెళ్లే వాహనాలను ప్యాట్నీ, క్లాక్ టవర్, వైఎంసీఏ వైపు పంపుతారు. సంగీత్ నుంచి బేగంపేట వైపునకు వచ్చేవాహనాలను క్లాక్ టవర్, ప్యారడైజ్ మీదుగా రసూల్‌పురా దారికి పంపుతారు. ఆలుగడ్డబావి వైపు నుంచి తాడ్‌బండ్, బోయినపల్లి వైపు వెళ్లేవాహనాలను సీటీఓ, రాణిగంజ్ వైపునకు మళ్లిస్తారు. బోయిపల్లి వైపు నుంచి తివోలీ వైపు వచ్చే వాహనాలను సీటీఓ వైపునకు పంపుతారు. కార్ఖానా, జేబీఎస్, తిరుమలగిరి వైపు నుంచి ప్యాట్నీ వైపునకు వెళ్లే వాహనాలను స్వీకార్ ఉపకార్, వైఎంసీఏ, క్లాక్‌టవర్ వైపునకు పంపుతారు. తివోలి క్రాస్‌రోడ్స్, ప్లాజా క్రాస్‌రోడ్స్ నుంచి పరేడ్ గ్రౌండ్‌కు వెళ్లే దారిని మూసివేస్తారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించి రద్దీ నివారించాలని సీపీ విజ్ఞప్తి చేశారు.

# ముగిసిన పోలింగ్ ఘట్టం

**న్యూఢిల్లీ/కోల్‌కతా :** దేశంలో లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ఘట్టం ముగిసింది. చివరి, ఏడవ దశ పోలింగ్ శనివారం స్వల్ప ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 5 గంటల వరకు 58.34 శాతం ఓటింగ్ నమోదయింది. పశ్చిమ బెంగాల్‌కు చెందిన సందేశ్‌ఖాలీ ప్రాంతంలో టీఎంసీ, బీజేపీ మద్దతుదారుల మధ్య హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. కొన్ని పోలింగ్ కేంద్రాలను ఆక్రమించుకుని రిగ్గింగ్‌కు పాల్పడటం, ఈవీఎంలలో అవాంతరాలు ఏర్పడినట్లుగా ఫిర్యాదులు వచ్చాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వరుసగా మూడో సారి పోటీ చేస్తున్న ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసితో సహా ఏడు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతమైన చండీగఢ్‌లోని 57 నియోజకవర్గాలకు పోలింగ్ జరిగింది. తీవ్రమైన వేడి వాతావరణం మధ్య చండీగఢ్‌తో పాటు పంజాబ్‌లోని మొత్తం 13, హిమాచల్ ప్రదేశ్‌లోని నాలుగు, ఉత్తర ప్రదేశ్‌లోని 13, పశ్చిమ బెంగాల్‌లోని 9, బీహార్‌లో 8, ఒడిశాలో 6, జార్ఖండ్‌లోని మూడు స్థానాలకు ఓటింగ్ జరిగింది. అలాగే ఒడిశాలోని మిగిలిన 42 అసెంబ్లీ నియోజకవర్గాలకు, హిమాచల్ ప్రదేశ్‌లోని ఆరు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల పోలింగ్ జరిగింది. శనివారం నాటి ఓటింగ్‌తో ఏప్రిల్ 19న ప్రారంభమైన మారథాన్ పోలింగ్ ప్రక్రియ ముగిసింది. ఆంధ్ర ప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు కూడా ఎన్నికలు జరిగాయి.

**ఆరువారాలు కొనసాగిన ఎన్నికలు**

దేశంలో ఆరు వారాల పాటు లోక్‌సభ ఎన్నికలు కొనసాగాయి. 1951-52 తర్వాత రెండవ అతి పొడవైన సాధారణ ఎన్నికలు ఇవి కావడం విశేషం. బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ వరుసగా మూడోసారి అధికారం చేపట్టాలని కోరుకుంటుండగా, కొన్ని రాష్ట్రాల్లో ఉమ్మడి పోరాటం చేయడం ద్వారా ఎన్‌డీఏను కలవరపెట్టాలని ప్రతిపక్ష ఇండియా కూటమి ప్రయత్నించింది. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈసీ ఓటింగ్ యాప్ ప్రకారం సాయంత్రం 5 గంటల వరకు అంచనా వేసిన పోలింగ్ శాతం 58.34గా ఉంది. జార్ఖండ్‌లో దాదాపు 67.95 శాతం ఓటింగ్ నమోదయింది. ఉత్తర ప్రదేశ్‌లో 54 శాతం, పశ్చిమ బెంగాల్‌లో 69.89 శాతం, బీహార్‌లో 48.86 శాతం, హిమాచల్ ప్రదేశ్‌లో 66.56 శాతం పోలింగ్ నమోదయింది. పంజాబ్‌లో సాయంత్రం 5 గంటల వరకు 55.20 శాతం, చండీగఢ్‌లో 62.80 శాతం, ఒడిశాలో దాదాపు 62.46 శాతం ఓటింగ్ నమోదయింది. సార్వత్రిక ఎన్నికల తొలి ఆరు దశల్లో వరుసగా 66.14 శాతం, 66.71 శాతం, 65.68 శాతం, 69.16 శాతం, 62.2 శాతం, 63.36 శాతం పోలింగ్ నమోదయింది. తుది విడత ఎన్నికల బరిలో ఉన్న 904 మందిలో ఇతర ప్రముఖ అభ్యర్థులు కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ, ఆర్‌జేడీ అధినేత లాలూ ప్రసాద్ కుమార్తె మిసా భారతి, నటి కంగనా రనౌత్ ఉన్నారు. ఇదిలాఉండగా, బీజేపీ ఈసారి 370 సీట్లను లక్ష్యంగా పెట్టుకుంది. దాని మిత్రపక్షాల సహాయంతో 400 మార్కును దాటుతామని చెబుతోంది. పార్లమెంటు దిగువ సభలో 543 స్థానాలు ఉండగా, మెజారిటీ మార్కు 272. మంగళవారం ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

**బెంగాల్‌లో ఘర్షణలు**

బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీలో ఎన్నికల అవకతవకల ఆరోపణలపై టీఎంసీ, బీజేపీ మద్దతుదారుల మధ్య ఘర్షణలు చెలరేగాయి. టీఎంసీ గూండాలు ఓటర్లను ఓట్లు వేయకుండా అడ్డుకున్నారని బీజేపీ అభ్యర్థి రేఖా పాత్ర ఆరోపించారు. టీఎంసీ ఎదురు దాడి చేస్తూ, పాత్ర, బీజేపీ గూండాలు ఎన్నికల వాతావరణాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నించారని ఆరోపించింది. బసంతి ఎక్స్‌ప్రెస్ హైవేపై రెండు వర్గాలు ఘర్షణకు దిగడంతో గుంపును చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జి, బాష్పవాయువు ప్రయోగించారు. బసిర్‌హట్ ఎస్పీ హుస్సేన్ మెహెదీ రహమాన్ మాట్లాడుతూ సందేశ్‌ఖాలీలోని బయ్‌మరీ వద్ద టీఎంసీ, బీజేపీ మద్దతుదారుల మధ్య జరిగిన ఘర్షణలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారని, దీనికి సంబంధించి ఒకరిని అరెస్టు చేసినట్లు తెలిపారు. జాదవ్‌పూర్, డైమండ్ హార్బర్ నియోజకవర్గాల్లోని కొన్ని ప్రాంతాల్లో కూడా టీఎంసీ, బీజేపీ కార్యకర్తలు ఘర్షణకు దిగారు. జాదవ్‌పూర్‌లో టీఎంసీ, ఇండియన్ సెక్యులర్ ఫ్రంట్ (ఐఎస్‌ఎఫ్), బీజేపీ మద్దతుదారుల మధ్య ఘర్షణలు చెలరేగాయి. పార్టీలు తమ పోలింగ్ ఏజెంట్లను బూత్‌లలోకి రాకుండా ఆపారని ఆరోపించారు. జాదవ్‌పూర్ నియోజకవర్గం పరిధిలోని భాంగర్‌లో టీఎంసీ, ఐఎఫ్‌ఎఫ్ మద్దతుదారుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. రెండు వైపుల నుంచి నాటు బాంబులు విసురుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. రెండు వర్గాలు పరస్పరం ఆరోపణలు చేసుకోవడంతో పోలీసులు జోక్యం చేసుకోవడంతో నిరసనలు చెలరేగాయి. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు భద్రతా సిబ్బంది లాఠీచార్జి చేసి అనేక నాటు బాంబులను స్వాధీనం చేసుకున్నారు.

# తెలంగాణ ప్రజలకు దశాబ్ది శుభాకాంక్షలు: భట్టి

**విశాలాంధ్ర-హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్ర ప్రజలకు శనివారం శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, ఆలోచనల మేరకు ఆనాడు యూపీఏ చైర్‌పర్సన్ గా సోనియా గాంధీ ధైర్యంగా తెలంగాణ ప్రజల చిరకాల కోరికను నెరవేర్చారు. ప్రజల దశాబ్దాల కోరికను నెరవేర్చిన తెలంగాణ తల్లి సోనియాగాంధీకి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తొలి, మలిదశలో సుదీర్ఘకాలంగా సాగిన తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాలుపంచుకున్న కవులు, కళాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మేధావులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, కార్మికులు, కర్షకులు మహిళలు, రాజకీయ పార్టీల నాయకులందరికీ అభినందనలు తెలిపారు. ఏ ఆశయాలు, ఆకాంక్షల కోసం ప్రజలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు పాటుపడ్డారో అవి గత పది సంవత్సరాలుగా ఆచరణకు నోచుకోలేదు. నాటి పాలకుల నియంత పోకడలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు.

# రాష్ట్ర పునర్నిర్మాణానికి కట్టుబడి ఉన్నాం

## ప్రజాస్వామిక వాతావరణాన్ని పునరుద్ధరిస్తాం: రేవంత్ రెడ్డి



**విశాలాంధ్ర-హైదరాబాద్:** తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర పునర్నిర్మాణానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టడంతో పాటు ఇంతకాలం కోల్పోయిన ప్రజాస్వామిక వాతావరణాన్ని పునరుద్ధరిస్తామని భరోసా ఇచ్చారు. తెలంగాణ ప్రజలు నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని చెప్పారు. ప్రజా పాలనను అందిస్తామని పునరుద్ఘాటించారు. అన్ని రంగాల్లోనూ దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలిచేలా విధంగా భవిష్యత్ ప్రణాళికలు, సరికొత్త విధానాల రూపకల్పన మొదలైందని రేవంత్ రెడ్డి వక్కాణించారు. ఆవిర్భావ దశాబ్ది వేడుకల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రం 11వ సంవత్సరంలోకి అడుగుపెడుతోందని చెప్పారు. అమరులను స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కవులు, కళాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మేధావులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, రాజకీయ నాయకులందరికి అభినందనలు తెలిపారు. జూన్ 2వ తేదీకి అత్యంత ప్రాధాన్యముందని, ఈ రోజు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. విభజన చట్టం ప్రకారం ఇంతకాలం ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ ఇకపై తెలంగాణకు మాత్రమే రాజధాని అన్నారు. విద్యా, ఉద్యోగ అవకాశాల్లో సింహభాగం రాష్ట్ర ప్రజలకే దక్కుతుందని సీఎం చెప్పారు.

# బీఆర్ఎస్ దూరం

(మూడోపేజీ తరువాయి)

భిన్నదశలు, భిన్నమార్గాల్లో ఉద్యమ ప్రస్థానం సాగింది. తెలంగాణ ఉద్యమాన్ని కాంగ్రెస్ రక్తసిక్తం చేసిందనేది మీరు దాచేస్తే దాగని సత్యం. 1952 ముల్కీ ఉద్యమంలో సిటీ కాలేజీ విద్యార్థులపై కాల్పులు జరిపి నలుగురి ప్రాణాలు పొట్టన పెట్టుకున్నది. ఆదిశగా కాంగ్రెస్ క్రూర చరిత్ర కొనసాగింది. తెలంగాణ దశాబ్ది ఉత్సవం ఒక ఉద్విగ్న, ఉత్తేజకరమైన సందర్భమే. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరోగమన దిశగా తీసుకుపోతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉత్సవాల్లో కేసీఆర్ పాల్గొనడం సమంజసం కాదని బీఆర్ఎస్ తెలంగాణ వాదుల అభిప్రాయంగా ఉంది అని కేసీఆర్ ఆ లేఖలో పేర్కొన్నారు.

# 295 స్థానాల్లో గెలుస్తాం

(మూడోపేజీ తరువాయి)

అధ్వర్యంలో కేంద్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కాబోతోందని ధీమా వ్యక్తంచేశారు. 'ఇండియా కూటమి 295కుపైగా స్థానాల్లో గెలుస్తుంది. నాయకులందరితో మాట్లాడిన తర్వాతే ఈ అంచనాకు వచ్చాం. ఇది ప్రజాసర్వే. ఈ మేరకు సమాచారం ప్రజల నుంచి నాయకులకు చేరింది. ప్రభుత్వ సర్వేలు, ప్రభుత్వ మీడియా మిత్రులు సంఖ్య పెంచి మురిపిస్తున్నాయి. ప్రజలకు నిజమేమిటో చెప్పే ప్రయత్నాన్ని కూటమి నాయకులు చేస్తున్నారు. మన పోరు పూర్తి కాలేదు. అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలంతా అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. తమ వంతు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు' అని ఖర్గే అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో సానుకూల ఫలితాన్ని ఆశిస్తున్నామని, సర్వశక్తులు ఒడ్డి పోరాడామని, భారతీయులంతా అండగా నిలిచారని, ప్రజల పోల్ గెలుస్తుందని, బీజేపీ ఎగ్జిట్ పోల్స్ చిత్తవుతాయని ఖర్గే వ్యాఖ్యానించారు.

దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మాట్లాడుతూ బలమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా ఇండియా కూటమి ముందుకు వెళుతోందన్నారు. 295కుపైగా స్థానాల్లో ఇండియా కూటమి గెలుస్తుందని చెప్పారు. బీజేపీకి 200 స్థానాలు వస్తాయని, అదే ఎన్డీయేగా లెక్కేస్తే 235 స్థానాలు వస్తాయన్నారు. సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు ఇండియా కూటమికి అనుకూలంగా వస్తాయి. బీజేపీ ఓడిపోతుంది. ఆయన (మోదీ) సముద్రాన్ని చూసేందుకు వెళ్లారు. ప్రజలకు వెన్నుచూపారు' అని అన్నారు. సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా మాట్లాడుతూ మార్పు కోసం ప్రజలు ఓటేశారని చెప్పారు. ఇండియా కూటమికి 295కుపైగా స్థానాలు లభిస్తాయన్న అంచనా ఉందన్నారు. అప్రమత్తంగా ఉండాలని తమ ఏజెంట్లను ఇండియా కూటమి పార్టీలు మార్గనిర్దేశం చేశాయని చెప్పారు. ఓట్ల లెక్కింపు పారదర్శకంగా, నిష్పాక్షికంగా జరిగేలా చూడాలని కోరేందుకు ఈసీ అపాయింట్‌మెంటు కోరినట్లు రాజా తెలిపారు. జార్ఖండ్ సీఎం చంపై సోరెన్ మాట్లాడుతూ 'ఇండియా కూటమి జార్ఖండ్‌లో రాణిస్తుందని, 10కిపైగా స్థానాల్లో గెలుస్తుందని, 295కుపైగా స్థానాలతో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని చెప్పారు. ఆర్జేడీ నాయకుడు తేజస్వీ యాదవ్ మాట్లాడుతూ 'ప్రజలు గెలవబోతున్నారు... ఇండియా గెలుస్తుంది. జూన్ 4 తర్వాతే ప్రధాని అభ్యర్థి ఎవరో నిర్ణయిస్తాం' అని అన్నారు. '400 పార్' అనే బీజేపీ చిత్రం మొదటి దశలోనే ఫ్లాప్ అయిందని విమర్శించారు. సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మాట్లాడుతూ ఫలితాలు వచ్చాక ఉమ్మడి కనీస కార్యక్రమం రూపొందుతుందని, కొత్త ప్రభుత్వానికి అదే ఆధారమవుతుందని తెలిపారు. ఇండియా సమావేశంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, శరద్ పవార్, ఫరూక్ అబ్దుల్లా, దీపాంకర్ భట్టాచార్య, కల్పనా సోరెన్, రాఘవ్ చడ్డా తదితరులు పాల్గొన్నారు. టీఎంసీ, పీడీపీ అధినేతలు మమతా బెనర్జీ, మెహబూబా ముఫ్తీ వేర్వేరు కారణాలతో గైర్హాజరయ్యారు.

**ఎగ్జిట్ పోల్స్ చర్చల్లో పాల్గొంటాం: పవన్ ఖేరా**

ఎగ్జిట్ పోల్స్‌పై జరిగే టీవీ చర్చల్లో ఇండియా కూటమి పాల్గొంటుందని కాంగ్రెస్ అధికార ప్రతినిధి పవన్ ఖేరా తెలిపారు. ఇండియా కూటమి భేటీ అనంతరం ఈ మేరకు నిర్ణయం జరిగిందని వెల్లడించారు. ఎగ్జిట్ పోల్స్ ఫిక్సింగ్ చేసే బీజేపీ నిజరూపాన్ని బట్టబయలు చేయాలని ఇండియా కూటమి సంకల్పించినట్లు తెలిపారు. తొలుత ఎగ్జిట్ పోల్స్‌పై చర్చల్లో పాల్గొనరాదని భావించగా, శనివారం భేటీ క్రమంలో అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత నిర్ణయాన్ని మార్చుకున్నట్లు పవన్ ఖేరా వెల్లడించారు.

**కలెక్టర్లకు అమిత్‌షా బెదిరింపులు: జైరాం రమేశ్**

కేంద్ర మంత్రి అమిత్ అన్ని జిల్లా మెజిస్ట్రేట్‌లు, కలెక్టర్లను బెదిరిస్తున్నారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ విమర్శించారు. 'కేంద్ర హోంమంత్రి... అందరు డీఎంలు/కలెక్టర్లకు ఫోన్లు చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇప్పటికే 150 మందితో మాట్లాడారు. దీనిని బట్టి అధికారం కోసం బీజేపీ ఎంతలా ప్రాకులాడుతున్నదో అర్థం చేసుకోవచ్చు' అని 'ఎక్స్'లో పేర్కొన్నారు.

# కేజ్రీవాల్ బెయిల్‌పై తీర్పు రిజర్వు

(మూడోపేజీ తరువాయి)

తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. కేజ్రీవాల్ శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి కేసును తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. తనంతట తానుగా లొంగిపోనున్నట్లు ఆయన తెలిపారన్నారు. 'మధ్యంతర బెయిల్ సమయంలో ప్రచారం నిర్వహించిన కేజ్రీవాల్‌కు ఆకస్మికంగా సుస్తీ చేసిందా? వాస్తవాలు తొక్కి పెట్టి తప్పుడు ప్రకటనలు చేశారు. తన ఆరోగ్యం గురించి అబద్ధాలు చెప్పారు' అని ఆరోపించారు. ఈ ఆరోపణలను కేజ్రీవాల్ తరపున న్యాయవాది తోసిపుచ్చారు. కేజ్రీవాల్ ఆరోగ్యం బాగాలేదని, ఆయనకు చికిత్స అవసరమని చెప్పారు. బెయిల్ కాలాన్ని పొడిగించాలని న్యాయస్థానాన్ని కోరారు.

అంతకుముందు మెహతా వాదిస్తూ 'సుప్రీంకోర్టు ఉత్తర్వుల్లో ఆయన లొంగిపోతారని ఉంది. ఇప్పటివరకు ఆ ఉత్తర్వులు సవరించలేదు. ఆయన లొంగిపోవాల్సిందే. ఈ కోర్టు తీర్పు కారణంగా ఆయనకు మధ్యంతర బెయిల్ ఇవ్వలేదు. సుప్రీంకోర్టు ఆదేశాలతోనే మధ్యంతర బెయిల్ లభించింది. సుప్రీంకోర్టు ఆదేశాల పొడిగింపును ఆయన కోరుతున్నారు. ఇది ఆమోదయోగ్యం కాదు. సాధారణ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఆయనకు ఉన్నది తప్ప తాత్కాలిక బెయిల్ పొడిగించేలా కోరేందుకు కాదు. ఆరోగ్యం బాగాలేదనే వ్యక్తి... బయటకు వచ్చినప్పటి నుంచి నిమిషం, రెండు నిమిషాలు కాదు... గంటల కొద్దీ ప్రచారం చేశారు. వైద్య నివేదికలు ఆలస్యం చేసి కోర్టును మోసం చేయాలని చూస్తున్నారు. పరీక్షలు అవసరమైతే జైల్లో అందుకు వసతులు కల్పిస్తారు. కావాలంటే ఎయిమ్స్‌కు లేక ఇతర ఆసుపత్రికి పంపుతారు. నేను చచ్చిపోతాను... మూత్రపిండాలు పనిచేయకపోవచ్చు అని చెప్పే వ్యక్తి మే 25 నుంచి ఇప్పటివరకు ఎందుకు ప్రాథమిక పరీక్షలు చేయించుకోలేదు? న్యాయస్థానంతో ఆటలాడుతున్నారా? ఆయన విన్నపాన్ని అంగీకరించవద్దు' అని అన్నారు. దీనికి కేజ్రీవాల్ తరపు న్యాయవాది స్పందిస్తూ 'మధ్యంతర బెయిల్ లభించింది ప్రచారం చేసేందుకే కాబట్టి అనారోగ్యంగా ఉన్నప్పటికీ ఆప్ నాయకుడు ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచార ఒత్తిడి ఆయన మధుమేహాన్ని మరింత పెంచింది. ఇప్పుడు పరీక్షలు చేయించుకోకుండా జైలుకు వెళితే కేజ్రీవాల్‌కు ముప్పు పొంచివుంటుంది' అని అన్నారు.

కాగా, మే 10న కేజ్రీవాల్‌కు 21 రోజుల మధ్యంతర బెయిల్‌ను సుప్రీంకోర్టు మంజూరు చేసింది. లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం చేసేందుకు అనుమతిచ్చింది. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా తుదిదశ పోలింగ్ ముగిసిన మరుసటి రోజు అనగా జూన్ 2వ తేదీన లొంగిపోవాలని సూచించింది. కేజ్రీవాల్ తీహార్ జైలు నుంచి విడుదలైన తర్వాత ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఢిల్లీ, మహారాష్ట్రలో ప్రచారం చేశారు.

# మూడోసారీ మోదీనేనా!

(మూడోపేజీ తరువాయి)

మధ్య నిలుస్తుందని, ఇతర పార్టీలకు దాదాపు 36 స్థానాలు వస్తాయని అంచనా వేశాయి.

**రాజస్థాన్, పంజాబ్‌లో కాంగ్రెస్ మెరుగు**

యాక్సిస్ మై ఇండియా ఎగ్జిట్ పోల్ ప్రకారం రాజస్థాన్‌లో కాంగ్రెస్ మెరుగైన పనితీరు కనబరిచినట్లు పేర్కొంది. 2019 తరహా ఫలితాలు పునరావృతమయ్యే అవకాశం లేదని తెలిపింది. ఇండియా కూటమి 5 నుంచి 7 సీట్లు సాధిస్తుందని వెల్లడించింది. పంజాబ్‌లోని 13 స్థానాల్లో కాంగ్రెస్ 7 నుంచి 9 సీట్లు గెలుస్తుందని అంచనా వేసింది. అతి చిన్న రాష్ట్రమైన గోవాలో ఎన్‌డీఏ, ఇండియా కూటమి ఒక్కో సీటు గెలుచుకుంటాయని అంచనా వేసింది. జార్ఖండ్‌లో ఈసారి జేఎంఎం-కాంగ్రెస్‌తో కూడిన ఇండియా కూటమి గతసారి కంటే 11 శాతం పెరిగి 41 శాతం ఓట్లను సాధించే అవకాశం ఉంది. కర్నాటకలో కాంగ్రెస్ ఓట్ల శాతం పెరిగే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. మరోవైపు, కేరళలో కూడా ఇండియా కూటమి మంచి విజయం సాధిస్తుందని అంచనా వేశాయి. ఇక్కడ యూడీఎఫ్ 17 నుంచి 18 స్థానాలు దక్కించుకుంటుందని పేర్కొన్నాయి. ఎన్‌డీఏ కు కేవలం 2 నుంచి 3 స్థానాలు మాత్రమే వస్తాయని తెలిపాయి.

**తమిళనాడులో 'ఇండియా'దే హవా**

ఎగ్జిట్ పోల్స్ అంచనాల ప్రకారం, దక్షిణాది రాష్ట్రం తమిళనాడులోని 39 లోక్‌సభ స్థానాల్లో అధికార డీఎంకే 20-22 సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని అంచనా. మిత్రపక్షమైన కాంగ్రెస్‌కు 6-8 సీట్లు వచ్చే అవకాశం ఉంది. అయితే సొంతంగా ఎన్నికల్లో పోటీ చేసిన బీజేపీ కూడా 1 నుంచి 3 సీట్లు గెలుస్తుందని అంచనా.

# పీఓకే విదేశీ భూభాగం

## ఇస్లామాబాద్ హైకోర్టుకు తెలిపిన పాకిస్థాన్

ఇస్లామాబాద్: పాక్ ఆక్రమిత కశ్మీర్(పీఓకే) విదేశీ భూభాగమని పాకిస్థాన్ ప్రభుత్వం ఇస్లామాబాద్ హైకోర్టులో అంగీకరించింది. అక్కడ పాకిస్థాన్ చట్టాలు చెల్లబోవని చెప్పింది. పాత్రికేయుడి కిడ్నాప్ కేసుపై శుక్రవారం విచారణ సందర్భంగా పాకిస్థాన్ అదనపు అటార్నీ జనరల్ ఇస్లామాబాద్ కోర్టులో ఈ మేరకు వ్యాఖ్యానించారు. రావల్పిండిలోని తన ఇంట్లో ఉన్న అహ్మద్ ఫర్హద్ షా అనే పాత్రికేయుడిని పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ సంస్థ మే 15న కిడ్నాప్ చేసింది. దీనిపై ఆయన భార్య అక్కడి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ మోసిన్ అక్తర్ కయాని నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. అహ్మద్ ఫర్హద్‌ను కోర్టు ఎదుట ప్రవేశపెట్టాలని ఆదేశించింది. ప్రభుత్వం తరపున వాదనలు వినిపించిన అదనపు అటార్నీ జనరల్... ప్రస్తుతం అహ్మద్ 'పీవోకే'లో పోలీస్ కస్టడీలో ఉన్నట్లు కోర్టుకు తెలిపారు. అది విదేశీ భూభాగమని, అక్కడ ప్రత్యేక రాజ్యాంగం, చట్టాలు ఉంటాయని, పాకిస్థాన్ చట్టాలు చెల్లబోవని చెప్పారు. అందువల్ల అతడిని కోర్టు ఎదుట ప్రవేశపెట్టడం కుదరదని వివరించారు. దీనిపై స్పందించిన జస్టిస్ కయానీ... ఒకవేళ పీవోకే విదేశీ భూభాగమైతే పాకిస్థాన్ రేంజర్లు, పాక్ మిలటరీ ఎందుకు ఆ ప్రాంతంలోకి చొరబడుతున్నారని ప్రశ్నించారు. సామాన్యులను విచారణ పేరుతో ఇంటెలిజెన్స్ సంస్థలు బలవంతంగా నిర్బంధించడాన్ని న్యాయస్థానం తప్పుబట్టింది. మరోవైపు పాక్ న్యాయవాది వ్యాఖ్యలతో భారత్‌కు మరింత బలం చేకూరినట్లయింది. 'పీవోకే' భారత్‌లో అంతర్భాగమని, అది 1947 నుంచి పాక్ ఆక్రమణలో ఉందని భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్ ఎప్పటికప్పుడు చెబుతూనే ఉన్నారు. పీవోకే ఎప్పటికీ భారత్‌తోనే ఉంటుందని, అది భారత్‌లోనే ఉంటుందని వివిధ సందర్భాల్లో ఆయన నొక్కి చెప్పారు.